# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

గురువారం 8 ఆగస్టు 2024

పేజీలు : 12


# డీటీపై సిబ్బంది అలక, నిరసన...

▸▸ ఫరూక్ నగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఘటన ▸▸ విధులు వదిలి కాసేపు బయటకు వెళ్లిన సిబ్బంది ▸▸ ఆర్డీవో చొరవతో సద్దుమణిగిన వివాదం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : పని ఒత్తిడి ఎక్కువైందంటూ కార్యాలయంలో పనులను పక్కనబెట్టి... డీటీ (డిప్యూటీ తహశీల్దార్)పై అలకబూనిన రెవెన్యూ సిబ్బంది. ఓ చెట్టు కింద కూర్చొని నిరసన తెలిపారు. ఈ ఘటన ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం నాడు చోటు చేసుకుంది. పరిణామాలు ప్రజలను ఇబ్బందులకు గురిచేశాయి. వివరాల్లోకి వెళితే... మిగతా 2లో

# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

## అధికారులకు కలెక్టర్ శశాంక ఆదేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : లేఅవుట్ రూల్స్ రెగ్యులరైజేషన్, 2020కి సంబంధించిన అన్ని యూఎల్‌బీలలో ఎల్ఆర్ఎస్ అప్లికేషన్‌ల ప్రాసెసింగ్‌పై కలెక్టర్ శశాంక సంబంధిత ఆర్డీఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఇరిగేషన్ అధికారులతో బుధవారం నాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... జీవో ఎంఎస్ నెంబర్ 131, ఎంఎ అండ్ యూడీ (పీ3) డిపార్ట్‌మెంట్ తేదీ 31 ఆగస్టు 20202, జీవో ఎంఎస్ నెంబర్ 135 ఎంఎ అండ్ యూడీ (పీ3) డిపార్ట్‌మెంట్ తేదీ 16 సెప్టెంబర్ 2020 ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్న విధంగా క్రమబద్ధీకరణ ఛార్జీల చెల్లింపుపై అనధికారిక ప్లాట్లు/ లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం జారీ చేసిన విధానంపై మున్సిపల్ అధికారులతో చర్చించారు. ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ ప్రక్రియను సరళీకృతం చేయడానికి, క్రమబద్ధీకరించడానికి సీజీజీ ద్వారా పారదర్శక ఆన్‌లైన్ సాధనం రూపొందించాలన్నారు. ప్రభుత్వ భూములు మొదలైన వాటిలో ప్లాట్లు / లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ మార్గదర్శకాలు పైన మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా కార్యచరణ రూపొందించుకోని పని చేయాలన్నారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న లేఅవుట్ల క్రమబద్ధీకరణ మున్సిపల్ కమిషనర్లకు, మున్సిపల్ పరిధిలో లేనివి జిల్లా కలెక్టర్ పరిధిలోకి వస్తాయన్నారు. ఎల్ఆర్ఎస్ లో ప్లాట్ క్రమబద్ధీకరణకు మూడు స్థాయిల పరిశీలనలు చేయాలన్నారు. అందులో భాగంగా లేఅవుట్ క్రమబద్ధీకరణకు కావాల్సివి నాలుగు అంచెలు ఉంటాయన్నారు. స్థాయి-0: సీజీజీ ద్వారా సిస్టమ్ బేసుడు ఫిల్టరైజేషన్, లెవెల్-1: మల్టీడిసిప్లినరీ టీమ్‌ల ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్, స్థాయి-2: సీపీవో/టీపీవో (సెక్షన్ హెడ్) / డీపీవో స్థాయి-3: మున్సిపల్ కమిషనర్, వైస్ ఛాన్సలర్, అర్బన్ డవలప్ మెంట్ అథారిటీ, కలెక్టర్ లోకల్ బాడీస్ ద్వారా ఆమోదించబడుతాయని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, ఆర్డీఓలు సూరజ్ కుమార్, అనంత రెడ్డి, వెంకట్ రెడ్డి, సాయిరాం, వేణుమాధవ్, తహశీల్దారులు, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సేవా దృక్పథంతో పేదలకు ఉచిత వైద్యం అందించడం అభినందనీయం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : సీజనల్ వ్యాధులు ప్రబలే... వర్షాకాలంలో గ్రామాల్లో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రజల అవసరాలను గ్రహించి వారి అవసరాలకు అనుగుణంగా వైద్య సదుపాయాలను సమకూర్చాలనే ఆలోచన చేసిన హాజిపల్లి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ సింగారం దర్శన్, గ్రామంలోని కాంగ్రెస్ నాయకులను ఆయన అభినందించారు. ప్రజలకు సేవచేయాలనే ఆలోచన వచ్చిన నేతలకు సహకరిస్తూ... ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన ఏబీవీ హాస్పిటల్ వైద్యులు ఆనంద్‌ను సైతం ఎమ్మెల్యే ప్రశంసించారు. మిగతా 2లో

# అర్చకుల సంఘానికి అహర్నిశలు మా వంతు కృషి చేస్తాం

★ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరణం శ్రీకాంత్ రావు



కరణం శ్రీకాంత్ రావు



గౌరారం రాఘవేందర్ రావు

వికారాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గౌరారం రాఘవేందర్ రావ్ ధూప దీప నైవేద్య అర్చకుల సంఘానికి అహర్నిశలు మా వంతుగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరణం శ్రీకాంత్ రావ్, సహాయ కార్యదర్శి గౌరారం రాఘవేందర్ రావ్ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. డిడిఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ ఆదేశాలతో మంగళవారం కొడంగల్ పట్టణంలో ధూప దీప నైవేద్య వికారాబాద్ జిల్లా అధ్యక్షులు లోకుర్తి జయతీర్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్చకుల సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధికి చెందిన కరణం శ్రీకాంత్ రావ్ ప్రధాన కార్యదర్శిగా, సహాయ కార్యదర్శిగా గౌరారం రాఘవేందర్ రావ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర,జిల్లా సంఘం తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా ధూప దీప నైవేద్య అర్చకుల సంఘ నియమ నిబంధనలను పాటిస్తూ, రాష్ట్ర,జిల్లా అధ్యక్షుల ఆదేశాలను అనుసరిస్తూ సంఘ బలోపేతానికి ఎల్ల వేళలా మా వంతు కృషి చేస్తామన్న వారు తెలియజేశారు.

# పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



పరిగి మేజర్ న్యూస్ (ఆగస్టు 07): పరిగి మున్సిపల్ పరిధిలోని పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిగి మున్సిపల్ పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్సిపల్ లోని వివిధ వార్డుల్లోని మున్సిపల్ పార్కులను ప్రణాళికా బద్దంగా అభివృద్ధి చేపట్టాలని కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. పార్కుల్లో కాలినడక బాటలను, యోగ బెడ్స్ ను, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా వివిధ పరికరాలను సమకూర్చి అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ వెంచర్లలో కూడా పార్కులు ఏర్పాటు చేసే విధంగా యజమానులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, ప్రజలను భాగస్వాములను చేసి వార్డుల వారీగా పారిశుద్ధ కార్యక్రమాలను చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్ధుల అవసరాలు, భోజన సౌకర్యంపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తాగునీటికి ఇబ్బంది కలుగకుండా నీటి సరఫరా జరిగేలా చూడాలని తెలిపారు. పాఠశాల గదులకు తగిన మరమ్మతులు చేపట్టాలని అదేవిధంగా వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిమిత్తం స్థలాలను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుధీర్ , తహసిల్దార్ ఆనందరావు, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# చెరువులు కబ్జాలకు గురి కాకుండా చూడాలి

## ఇరిగేషన్ ఎస్ఈని ఆదేశించిన కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : జిల్లాలోని చెరువులను కబ్జాలకు గురి కాకుండా చూడాలని సంబంధిత ఇరిగేషన్ ఎస్.ఈ ని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ శశాంక ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని చెరువులు కబ్జాలకు గురి కాకుండా ఎఫ్.టి.ఐలను గుర్తించాలని తెలిపారు. అక్రమణలు జరగకుండా గట్టి నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత కూడా మనపైనే ఉందని అన్నారు. చెరువులను జాయింట్ సర్వే నిర్వహించి ఎఫ్.టి.ఐలను, బఫర్లను గుర్తిస్తూ కడీలను, సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తే ఆక్రమణకు గురు కాకుండా కాపాడగలుగుతామని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు తయారు చేసి బాధ్యతగా ప్రతి ఒక్కరూ పని చేయాలని తెలిపారు. భూములకు సంబంధించి ఆన్ అథరైజడ్ లేఅవుటల లిస్ట్ తయారు చేయాలని, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురుకాకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి, ఆర్డీఓలు సూరజ్ కుమార్, అనంత రెడ్డి, వెంకట్ రెడ్డి, సాయిరాం, వేణుమాధవ్, తహశీల్దారులు, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా బి రాజేష్ , ప్రధాన కార్యదర్శి బి. శ్రీధర్ రెడ్డి



శంషాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 07) : శంషాబాద్ మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఈనెల 5వ తేదీన శంషాబాద్ లో జరిగింది. అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పి. చంద్రశేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా బి. రాజేష్ ( ఎల్ బీ ఎం హై స్కూల్ కాపు గడ్డ ) , ప్రధాన కార్యదర్శిగా బీ . శ్రీధర్ రెడ్డి (కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆర్బి నగర్), కోశాధికారి పి. నిరంజన్( జ్ఞాన సరస్వతి హై స్కూల్ , పెద్ద గోల్కొండ ) ఉపాధ్యక్షులు ఎన్ . వి. హరిప్రసాద్ , కె దీప్తి, సహాయ కార్యదర్శి సాల్మన్ రాజ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అమన్, టి. ఎం .కిరణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా బుధవారం నూతన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మీడియాతో మాట్లాడుతూఅసోసియేషన్ సభ్యులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నియమ నిబంధనలను అమలు పరచడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. సమస్యలు వచ్చినప్పుడు వాటిని ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించడానికి కావాల్సిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## గర్భిణీ మహిళకు పురుడు పోసిన పోలీసులు, స్థానిక మహిళలకు రాచకొండ సిపి సత్కారం



మాడ్గుల, మేజర్ న్యూస్ ( ఆగస్టు 07): మాడ్గుల పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నెల 5న రాత్రి సమయంలో కుటుంబ సభ్యుల తోడు లేకుండా అత్యవసర పరిస్థితిలో ఉన్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఒక గుర్తు తెలియని నిండు గర్భిణీ మహిళ గురించి డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందుకున్న గస్తీ పోలీసులు వెంటనే ఆమె వద్దకు చేరుకొని అత్యవసర పరిస్థితుల్లో వారే ఆమెకు రక్షణగా ఉండి స్థానిక మహిళల సహాయంతో పురుడుపోసి మానవతను చాటుకున్న విషయం విధితమే. ఈమేరకు విషయం తెలుసుకున్న రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు బుధవారం ప్రసవ వేదనతో ఇబ్బంది పడుతున్న నిండు గర్భిణికి ఆపన్నహస్తం అందించేలా సత్వరమే స్పందించిన తనతో పాటు కాపాడిన పెట్రో కార్ సిబ్బంది రాజేందర్, సురేశ్ , సదరు గర్భిణి మహిళకు పురుడు పోసిన స్థానిక మహిళలైన దుబ్బాక జంగమ్మ, వరికుప్పల భారతమ్మలను అభినందించి సత్కరించినట్లు సి.ఐ. పల్సా నాగరాజుగౌడ్ తెలిపారు. స్థానిక మహిళలు దుబ్బాక జంగమ్మ, వరికుప్పల భారతమ్మలు పోలీసుల అభ్యర్ధన మేరకు వెంటనే ముందుకు వచ్చి నిండు గర్భిణి మహిళకు పురుడు పోసి మానవత్వాన్ని చాటుకుని ఎంతో మందికి ప్రేరణ కల్పించారని ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. ఇటువంటి మానవతావాద చర్యలతో ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం మరింతగా పెంచుతాయని కమీషనర్ పేర్కొన్నట్లు సి.ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్ తదితర అధికారులు పాల్గొన్నారని సి.ఐ నాగరాజు గౌడ్ తెలిపారు.

## నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటా

### మాజీ ఎంపిటిసి అరవింద్ నాయక్



యాచారం మేజర్ న్యూస్ ఆగస్టు ( 07): మండల పరిధిలో మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన బాణావతి మధుప్రియ అని విద్యార్థి పదవ తరగతి ఎం జె పి ఆర్ ఈ ఎస్ లో పూర్తిచేసుకుని అత్యధిక మార్కులు సాధించి,%×××ుడ =+ఖఖ% బాసరలో స్థానం సాధించారు. బుధవారం స్వ గ్రామంలో గ్రామ ఎంపీటీసీ అరవింద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కదారి యాదయ్య తోపాటు గ్రామ పెద్దలు ఆమెను ఆహ్వానించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చదువుకునే విద్యార్థులకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, పటాన్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు బిల్లులు వెంటనే చెల్లించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులులిఅంజయ్య



యాచారం మేజర్ న్యూస్ (ఆగస్టు 07): ఉపాధి హామీ పథకం లో పని చేసిన కూలీలకు సుమారుగా 10వారాల కూలీ డబ్బులు విడుదల చేయక పోవడంతొ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని . పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయలని ఆయన డిమాండ్ చేశారు. గత నెలలో %వీూణూ% ఆఫీసు ముందు ధర్నా చేసిన, ఇప్పటికీ బిల్లులు రాకపోవడం దుర్మార్గం అని హెచ్చరించారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం పూర్తిగా నిర్వీర్యం చేయడంలో కుట్రలో భాగమే అని అన్నారు . ఉపాధి హామీ చట్ట ప్రకారం ప్రతి వారం కూలీ డబ్బులు విడుదల చేయాలి . .కూలీలకు డబ్బులు రాక పోవడం వలన తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ కూలీలకు డబ్బులు విడుదల చేయకపోతే ఆందోళన చేస్తామని చెప్పారు.

## స్వచ్ఛదనం- పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి



కేశంపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 7): పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా పరిషతత్ సి ఈ ఓ కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ లో పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని. వన మహోత్సవం నిర్వహించడం జరిగింది, అనంతరం గ్రామపంచాయతీ నర్సరీలను ,గ్రామ పంచాయతీ సెక్రికేషన్ షెడ్ లను సందర్శించి పంచాయతీ కార్యదర్శి కి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎం పి ఓ కిష్టయ్య , గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శిరీష ,ఏపీవో అజీజ్ మరియు పంచాయతీ కార్యదర్శి స్వరూప్,పాల్గొనడం జరిగింది.



# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**మొదటిపేజీ తరువాయి...** గ్రామాల్లో సీజినల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, డాక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. శిభిరాన్ని ఉద్దేశించి డాక్టర్ ఆనంద్ కుమార్, భార్గవి దంపతులు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సామాజిక సేవలో భాగంగా ఏబీవీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామస్తులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో షాద్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్, ఎంపీటీసీల సంఘం నాయకులు శ్రీశైలం, నర్సప్ప మాజీ సర్పంచ్ కృష్ణ, కమ్మదనం నవీన్, విష్ణు హాస్పిటల్ యజమాన్యం, మరియు సిబ్బంది, నాయకులు సింగారం మహేందర్, ఇస్నాతి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## డీటీపై సిబ్బంది అలక, నిరసన...



**మొదటిపేజీ తరువాయి...** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ రెవెన్యూ కార్యాలయం సిబ్బంది బుధవారం ఉదయం విధులను పక్కనబెట్టి గేటు బయట కూర్చొని నిరసన తెలిపారు. ఏంటని అడిగిన వారికి తమ అధికారి తహశీల్దార్ వచ్చే వరకు విధుల్లోకి వెల్లమని, డీటీ తమకు పని ఒత్తిడి పెంచుతున్నాడని చెప్పుకొచ్చారు. కొంత సేపటికి విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఆర్డీవో కలుగజేసుకొని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమనిగింది. సిబ్బంది ఎవ్వరి విధుల్లో వారు చేరారు.

# యువతి అదృశ్యం

## పోలీసులకు ఫిర్యాదు చేసిన తండ్రి మల్లేష్



షాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్ట్ 07) : షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువతి అదుష్యమైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే... మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన మరగల్ల మల్లేష్‌కు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. చిన్న కుమార్తె మరగల్ల అక్షయ (18) మంగళ వారం రాత్రి సుమారుగా 10:00 గంటల సమయంలో ఇంట్లో వాళ్ళతో కలిసి బోజనం చేసి రోజుమాదిరిగానే నిద్రకు ఉపక్రమించింది. అయితే మధ్య రాత్రి సుమారుగా 2:00 గంటల సమయంలో మెలుకువ వచ్చి చూసిన కుటుంబ సభ్యులకు అక్షయ కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. ఉదయం వరకు తెలిసిన వాళ్ల వద్ద వాకబు చేసినా... ఫలితం లేకపోయింది. దీంతో అక్షయ తండ్రి మరగల్ల మల్లేష్ షాబాద్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. రాత్రి తాము చూసినప్పుడు తమ కూతురు ఆకుపచ్చ రంగు ప్యాంట్, ఎరుపు రంగు టీ షర్ట్ ధరించి వుందని పేర్కొన్నారు. కాగా... నానాజీపూర్ గ్రామానికి చెందిన శంకరయ్య కుమారుడు సందీప్‌పై అనుమానం వుందని మల్లేష్ తెలిపారు. ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ కాంతారెడ్డి తెలిపారు.

# స్వచ్ఛ ధనం - పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

● మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు,7) : రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు కోరారు. బుధవారం తూముకుంట మున్సిపల్ పరిధిలోని సింగాయిపల్లిలో స్వచ్ఛదనం, పచ్చదనం లో భాగంగా ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఖాళీ స్థలాల్లో అత్యధికంగా మొక్కలు నాటాలని తెలిపారు. అనంతరం సింగాయిపల్లి లోని పలు కాలనీలలో పాడైన రోడ్లపై వెట్ మిక్స్ వేసి



రోడ్లను చదును చేశారు. అనంతరము తూంకుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కుక్క కాటు నియంత్రణ, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కమీషనర్ వెంకట గోపాల్ తగు సూచనలు చేశారు. మున్సిపల్ పరిధిలోని 16 వార్డులలో పాడైన రోడ్లపై వెట్ మిక్స్ వేసి రోడ్లను చదును చేశారు. అలాగే మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పరిసరాలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాలలో లో డీ ఎం డబ్ల్యూ ఓ స్పెషల్ ఆఫీసర్ వాణి, డిప్యూటీ ఈఈ సునీత, మేనేజర్ శ్రవణ్ కుమార్, ఆర్ ఐ భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు , సిబ్బంది పాల్గొన్నారు.

# జీవితం పై విరక్తి చెంది వ్యక్తి మృతి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 07) : జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అలియాబాద్ గ్రామానికి చెందిన మహేష్ (38) వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్. 2020లో తన భార్య మృతి చెందింది. మహేష్ పై తన భార్య మృతి పై కేసు నమోదైంది. అప్పటినుంచి నిరాశకు గురైన మహేష్ జీవితంపై విరక్తి చెంది తన వ్యవసాయ పొలంలో రాతి గోడ కడిరాయికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 'ఇంటింటా ఇన్నోవేటర్ -2024'

● దరకాస్తుల గడువు ఈ నెల 10 వరకు పెంపు



పోస్టర్ లను.. ఆవిష్కరించిన అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్ట్ 07): ఇంటింటాఇన్నోవేటర్ - 2024 కార్యక్రమం కోసం దరఖాస్తుల గడువును పొడిగిస్తున్నట్లు తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్‌వెల్లడించింది. ఎంట్రీలను సమర్పించడానికి ఈ నెల 10 వరకు పొడిగిస్తున్నట్లు పేర్కొంది. ఈ ఏడాది 6వ, ఎడిషన్తో ముందుకు వచ్చిన ఇంటింటా ఇన్నోవేటర్ఆవిష్కర్తలు తమకార్యక్రమం గ్రామీణ తెలంగాణలో ఆవిష్కరణ, వ్యవస్థాపకతను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. తమ స్థానిక సవాళ్లకు పరిష్కారాలను తీసుకువచ్చే ఉద్దేశంతో, ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణలు తయారు చేసిన ప్రజలను రాష్ట్ర ప్రజలకుపరిచయం చేస్తూ, ఆ




ఆవిష్కరణలనుఆగస్టు 15న, ప్రదర్శించే అవకాశాన్నిఅందిస్తుంది. దరఖాస్తులను వాట్సాప్‌ద్వారా9100678543కు పంపించాలి. పేరు,వయస్సు, ఫోటో, వృత్తి,గ్రామం,మండలం, ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణ గురించి 100 పదాల వివరణ, నాలుగు అధిక-రిజల్యూషన్ చిత్రాలతో పాటురెండు వీడియోలు (2నిమిషాలలోపు) పంపించాలని తెలిపింది.




# బంగారం షాపు లో భారీ చోరీ

## 18 లక్షల విలువల గల అభారణాలు దోచుకెళ్లారు



శామిర్ పేట,మేజర్ న్యూస్(ఆగస్ట్,7):ఓ షాపులో సుమారు 18 లక్షల విలువైన బంగారు ఆభరణాలను గుర్తుతెలియని దుండగులు దొంగిలించారు. ఈ సంఘటన షామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని తూముకుంట మున్సిపాలిటీలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. తూముకుంట మున్సిపాలిటీ మండలం గణేష్ కృష్ణ జువెల్లరీ షాపుని నిర్వహిస్తున్నారు. రోజువారి మాదిరిగా మంగళవారం షాప్ నకు తాళాలు వేసి వెళ్ళిపోయారు. బుధవారం ఉదయం షాప్ తాళం విరగొట్టి ఉండటాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు షట్టర్ తాళం విరగ్గొట్టి, రాడ్డు సహాయంతో షట్టర్ ను పైకి లేపి దొంగతనానికి పాల్పడ్డారని నిర్ధారించుకున్నారు.అనంతరం పోలీసులు క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. షాప్ లో ఉన్న దాదాపు 46 తులాల బంగారం నగలు, 80 కిలోల వెండి నగలు, కొంత నగదుతో పాటు సీసీ కెమెరాల ఫుటేజ్ ని ఎత్తుకెళ్లారని, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. దీంతో సంఘటన స్థలాన్ని బాలనగర్ డీసీపీ సురేష్ కుమార్, మేడ్చల్ అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి, పెట్ బషీర్బాగ్ ఏసీపీ రాములు, స్థానిక సీఐ శ్రీనాథ్ రెడ్డిలో సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. దాదాపు ముగ్గురు వ్యక్తులు ఆ దొంగతనానికి పాల్పడి ఉంటారని వారిని పట్టుకునేందుకు పది టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతంలో సమానం

● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.



ర్యాలీనీ ప్రారంభిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : తల్లిపాలు బిడ్డకు అమృతంలో సమానమని, బాలింతలంతా తమ బిడ్డలకు పోతపాలు కాకుండ తల్లిపాలు తాగించాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి అంగన్వాడి-2 కేంద్రంలో బుధవారం జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆయన తెలిపారు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్య ఎదుగుదలకు దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం ర్యాలీనీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్ మోటుపల్లి పోచమ్మ, శానిటరీ ఇన్స్పెక్టర వాణి, మణెమ్మ, టీచర్లు, అయాలు, గర్భిణి స్త్రీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ అడిక్‌మెట్ డివిజన్‌లో స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమంపై బాలలకు అవగాహన కల్పించారు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్,అనంతరం బాలలతో కలసి మొక్కలు నాటారు.

In the Court of Honorable XXV Additional Chief Judge
City Civil Court at Hyderabad
O.S / 286 / 2024
Between:
Lokesh Jain & another
...Plaintiff
And
The S.R.O. Hyderabad & another
...Defendant
To,
All Concern,
Please take the notice that above mentioned Plaintiffs have filed the suit for Declaration to declare the Plaintiffs as legal heirs of late Smt. Sima Jain vide original suit no. 286/2024 Pending before Hon'ble XXV Additional Cheif Judge, City Civil Court, Hyderabad, if any person / persons has / have any claim of whatever, they may appear above mentioned court either in person or through on advocate on 14-8-2024. Failing which the matter will be treated in your absence holding you responsible for all costs and consequences there of .
By Order of Court
K. RAJANI
Advocate
16-113, New Mirjalguda,
Malkajgiri , Secunderabad
Cell: 9393099916.

# ఉత్తుంగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 07) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉత్తుంగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. బుధవారం తూముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వాహకులు నిరంజన్, వెంకటరమణిలు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉత్తుంగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఫౌండేషన్ మొదటి కార్యక్రమం ఇదని, భవిష్యత్తులో మా ఫౌండేషన్ నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, స్థానిక వార్డు కౌన్సిలర్ రాజు యాదవ్, పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు అన్నపూర్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెరువులు, కుంటల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తున్న ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సీపీఎం నాయకులు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-07) : అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని చెరువులు, కుంటల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తున్న ఇరిగేషన్ అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల సీపీఎం పార్టీ కార్యదరిశ ఏర్పుల నర్సింహా ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పుల నర్సింహా మాట్లాడుతూ మండల పరిధిలోని చెరువులు, కుంటలు ఎఫ్‌టిఎల్‌తో పాటు బఫర్‌జోన్ సైతం కబ్జాకు గురిఅవుతున్న ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇరిగేషన్ అధికారులు రిల్టర్లతో కుమ్మక్కై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లనే అనేక చెరవులు కబ్జాకు గురై వెంచర్లుగా మారుతున్నాయన్నారు. మాముళ్ల మత్తులో జూగుతున్న అధికారుల నిర్వాకం వల్లనే చెరువులు, కుంటలు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. తట్టిఅన్నారంలో గాలికుంట చెరువును వెంచర్‌దార్లు మింగేశారని, అలాగే జంగారెడ్డి కుంటను నామరూపాల్లేకుండా చేశారని, తట్టిఖాన చెరువులో రియల్టర్లు ప్లాట్లు చేసి అమ్ముకున్నారన్నారు. అదేవిధంగా ఊర చెరువు ఉనికి ప్రశ్నర్థకంగా మారిందని, పెద్దఅంబర్‌పేట ఈదుల చెరువు మద్యలోంచి రోడ్డునే వేస్తున్నారని, లష్కర్‌గూడ భైరాన్‌ఖాన్ చెరువు బఫర్‌జోన్‌ను ఆక్రమించి అక్రమంగా ఇండ్లు నిర్మిస్తున్నారని, పసుమాముల రాంచెరువు, పోచమ్మ చెరువులలో రియల్టర్లు కబ్జాచేసి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారన్నారు. అలాగే జాఫర్‌గూడ చెరువును నోవా కాలేజి యాజమాన్యం కబ్జా చేస్తున్న పట్టించుకునే వారు కరువయ్యారని ఆరోపించారు. తారామతిపేట పోల్కమ్మ చెరువులోంచి ఏకంగా ఓ రియల్టర్ రోడ్డును వేసిన ఇరిగేషన్ అధికారులు పత్తాలేరన్నారు. బండరావిరాల గ్రామంలో కంబాల చెరువులో వెంగబాంబ, ఉదయ్ క్రషర్స్ వారు రాళ్లతో నింపి కనుమరు చేశారన్నారు. కొత్త చెరువులో యధేశ్చగా కంకర మిషన్ ఏర్పాటు చేసిన ఇరిగేషన్ అధికారులు జాడ లేదన్నారు. మండలంలో ఇంత పెద్ద మొత్తంలో చెరువులు, కుంటలు కబ్జాలకు గురై అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోని ఇరిగేషన్ డీఈ, ఈఈ, సూపర్‌వైజర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరామన్నారు. 15 రోజుల్ల కలెక్టర్ బాద్యుల పై ఎలాంటి చర్యలు తీసుకోకపోతే తామే ఆయ గ్రామాల రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల కమిటి సభ్యులు వర్కాల ముత్యాలు, మేడిపల్లి శ్రీశైలం, గుండె శివ తదితరులు పాల్గొన్నారు.

# పలు కాలనీలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఆగస్టు 07): 28వ డివిజన్లోని పలు కాలనీలో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేషన్ మేయర్ ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 28వ డివిజన్ లో శ్రీ మారుతి నగర్ కాలనీ, చంద్ర విహార్ కాలనీ, వసంత్ విహార్ 1-2 కాలనీలు, ప్రెస్ కాలనీ లలో అంతర్గత మురుగు నీటి, సిసి రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ సూర్ణ గంటి అర్జున్ తోపాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కార్పొరేషన్ ఏఈఈ బిక్కు నాయక్, నాయకులు గట్టు బాలక్రిష్ణ, నరేష్, ప్రదీప్, కాలనీ వాసులు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతన, భక్తిభావాలు సమాజంలో శాంతికి దోహదం

## ★జంగోనిగూడ ఆలయ ధ్వజస్థంభ ఏర్పాటుకు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి రూ.లక్షా 11వేల విరాళం

నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): దైవచింతన, భక్తిభావాలు సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని ఉమ్మడి మహబూబ్‌నగర్ శాసనమండలి సభ్యులు నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం జంగోనిగూడ గ్రామంలోని నిర్వహిస్తున్న నందీశ్వరగణపతి శిఖర జీవ ప్రతిష్టాపన కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు, నాయకులు ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయంలో ధ్వజస్తంభ ఏర్పాటుకు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి తనవంతుగా ఒక లక్షా 11వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవానుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, నాయకులు తుమ్మల



జగన్, ఆంజనేయులు, జంగ బాలరాజు, వెంకట్ రెడ్డి, సుధాకర్, యాదయ్య, శ్రీకాంత్, నరేష్, వంశీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో ప్రమాదకరంగా మారిన విద్యుత్‌స్తంభం

**- పట్టించుకోవడంలో అధికారుల విఫలం - ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా అంటూ స్థానికుల ప్రశ్నలు - మౌనం వహిస్తున్న అధికారులు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం విరిగి నెలలు గడుస్తున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ ట్రంక్ విల్లాస్ సమీపంలో ఓ లారీ విద్యుత్‌స్తంభాన్ని ఢీకొట్టడంతో విద్యుత్ స్తంభం మధ్యలో రెండుగా విరిగి కేవలం ఇనుప చువ్వల మీద ఆగి ఉంది. ఆ విషయాన్ని డిఫెన్స్ కాలనీవాసులు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించారు. అయినా నెలలు గడుస్తున్నా ఇంత వరకు ఆ విద్యుత్ స్తంభాన్ని మార్చలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏవైనా అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేసి దానికన్నా ముందే జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుందని అంటున్నారు. ఈ స్తంభం ఎప్పుడైనా విరిగి కింద పడిపోయే అవకాశాలు ఉన్నాయని ఈ స్తంభానికి విద్యుత్ సరఫరా ఉండటంతో ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అసలే వర్షాకాలం విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ పర్యటన



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 07): బడంగ్పేట్ లోనీ కుర్మల్ గూడ, నాదర్గుల్, గుర్రం గూడ ఏరియాలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ పర్యటించి పరిశీలించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వివిధ డివిజన్లో కుర్మల్ గూడ, నాదర్గుల్, గుర్రం గూడ బుధవారం కార్పొరేషన్ కమిషనర్ రఘు, మేయర్, డిప్యూటీ మేయర్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ బడంగ్పేట్ లోని పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి అక్కడున్న విద్యార్థి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్,డి ఈ యాదయ్య, ఏ ఈ ఈ లు వినిల్ గౌడ్, బిక్కు నాయక్, కార్పొరేషన్ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి,దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, జీ. ఇంద్రసేన, వివిధ పార్టీల నాయకులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ లక్ష్మారెడ్డి ఐలమ్మని షాలిన్య ఇన్స్పెక్టర్ యాదగిరి కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుని జన్మదిన వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 07): ముదిరాజ్ సంఘం జిల్లా సీనియర్ నాయకుడు కాకి దశరథ జన్మదిన వేడుకలు అభిమానులు, ముదిరాజ్ సంఘం నాయకులు మధ్య ఘనంగా జరుపుకున్నారు. జన్మదినం పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం భవన్‌లో ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపన వారిలో కాకి రాములు, వెంకటేష్ ముదిరాజ్, లింగం ముదిరాజ్, డిల్లి శ్రీధర్ ముదిరాజ్, కొర్వి సురేందర్ ముదిరాజ్, జంగయ్య ముదిరాజ్, ఎడ్ల ఉదయ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలి

## ★ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ సంబరాలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 07):చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం గాంధీ భవన్ లో చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ ఉపాధ్యాయులు సంగిశెట్టి జగదీశ్వరరావు,గ్రేటర్ హైదరాబాద్ మాజీ అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి,చేనేత విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ అంకం శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మసున రవికుమార్ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. అనంతరం చేనేత కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.దేశ స్వతంత్ర ఉద్యమం జరుగుతున్న సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించిన రోజు ఆగస్టు 7 అని,కాబట్టి ఈరోజు జాతీయ చేనేత దినోత్సవంగా సంబరాలు జరుపుకుంటున్నామని అన్నారు. ఆనాడు దేశానికి బట్టలు చేతితోనేచి అందించిన పద్మశాలి నేతన్న నేడు సరైన ఉపాధి లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం పద్మశాలి నేతన్నలకు అండగా నిలిచి,సరైన సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కుల




వృత్తిని నమ్ముకున్న పద్మశాలీల చేనేత కల అంతరించిపోకుండా భవిష్యత్తు తరాలకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి సత్యసాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘణంగా ఏర్పాట్లు చేయాలి

**• జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఆగస్టు07):జిల్లాలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్సుహాల్‌లో జిల్లా అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అందరూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రద్రం చేయాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు రావలసి ఉందని , అంతకంటే ముందుగా ఏర్పాట్లపై అందరు అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నామని అందుకనుగుణంగా డయాస్, బ్యారికేడింగ్ ,సీటింగ్ ఏర్పాటు తో పాటు లోపల, వెలుపలికి వెళ్లే దారిని లెవెలింగ్ చేయవలసినదిగా అధికారులకు సూచించారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలిసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలిసు బందోబస్త్ ఏర్పాట్లు చూడవలసిందిగా ఆయన సూచించారు.పట్టణమంతా శుభ్రంగా ఉండేలా చూడాలని, రోడ్ల వెంట ముళ్ల పొదలను తొలగించాలని, అందరికి త్రాగు నీరు ఏర్పాటు చేయాలని మునిసిపల్ కమిషనర్ కు సూచించారు. పలు రంగుల పూలతో డయాస్ ను అందంగా అలంకరించాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, ముఖ్య అతిథికి జిల్లాలో జరుగుచున్న అభివృద్ధి పనులపై ప్రసంగం రూపొందించవలసినదిగా సూచించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయవలసినదిగా సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం అతిథులను ఆహ్వానించాలని , ఇన్విటేషన్ కార్డు రూపొందించాలని, ఓవరాల్ గా అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన పనులను పూర్తి చేసేలా, వేడుకలు విజయవంతంగా నిర్వహించేలా పర్యవేక్షించవలసినదిగా అదనపు కలెక్టర్ లకు సూచించారు. అదేవిధంగా గురుకుల ,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ల విద్యార్థులచే దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయించాలని కోరారు. ఫ్రీ బస్సు స్కీం పై ఆర్ టి సి ,గృహ జ్యోతి, మహాలక్ష్మి , గ్యాస్ కనెక్షన్, రైతు రుణ మాఫీ స్కీం లకు సంబంధించిన వివరాలతో స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్,వికారాబాద్,తాండూరు ఆర్డీఓలు వాసుచంద్ర,శ్రీనివాస్‌రావు,ఏ ఓ ఫర్హీన్ , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వాదులపై దాడికి పాల్పడ్డ పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**• పరిగి బార్ అసోసియేషన్**



పరిగిలో విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

పరిగి మేజర్ న్యూస్ (ఆగస్టు 07): జనగామ జిల్లాలో పోలీస్ స్టేషన్ కు వెళ్లిన న్యాయవాద దంపతులపై దాడి చేసిన సిఐ, ఎస్సై ల పై వెంటనే చర్యలు తీసుకోవాలని పరిగి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ యాదవ్, ఎం. భక్తకుమార్ లు డిమాండ్ చేశారు. బుధవారం పరిగి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ పరిగి బార్ అసోసియేషన్ లో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనగామ పోలీస్ స్టేషన్లో న్యాయవాద దంపతులు తమ క్లయింట్ కేసు విషయంలో స్థానిక సి.ఐ రఘుపతిను కలవడానికి వెళ్లగా కేసు విషయంతో నీకేం పని అంటు అగ్రహాంతో న్యాయవాద దంపతులు గద్దల అమృత రావు-కవితల పై తన పోలీస్ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్లోనే ఆకరణంగా చేయి చేసుకొని దాడి చేశారనినరోపించారు. ఈ ఘటనకు బాధ్యులైన సిఐ , ఎస్ఐ లను వెంటనే సస్పెండ్ చేసి వారి పైన తగిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు . న్యాయవాదులపై పోలీసుల దాడులు , అవమాన పరచడం నిత్యం తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపోజిట్ క్లయింట్స్ న్యాయవాదుల పై చేసే దాడులు, గతంలో అనేకమంది న్యాయవాదులపై దాడులు, హత్యలు చేసిన ఘటనలుంచుస్తున్నమన్నారు. ఇలాంటి సంఘటనలు న్యాయవాదులు న్యాయవాద వృత్తి లో కొనసాగడానికి భయపడే విధంగా పరిస్థితి నెట్టవేయబడుతున్నాయని పేర్కొన్నారు. ఇకనైనా తెలంగాణ వ్యాప్తంగా న్యాయవాదులు , బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ /సెక్రటరీలు, ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ బార్ సోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రెసిడెంట్, సెక్రటరీ, మరియు బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ చైర్మన్ ,సెక్రెటరీ మరియు మెంబర్స్ ఐక్యంగా ముందుకొచ్చి అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ ను సాధించే దిశలో జెండాలను ,అజెండాలను పక్కనపెట్టి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చి నిరంతర కార్యచరణ చేపడితే అడ్వకేట్ ప్రొటెక్షన్ సాధ్యం అవుతుందన్నారు. తద్వారా న్యాయవాదులకు రక్షణ సాధ్యపడుతుందనితెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లింగం, నరేందర్ యాదవ్, ఆనంద్ గౌడ్, ఏ జి పి బాలకముకుందాం, వెంకట్రాములు, జయలక్ష్మి , అలిమోద్దీన్, రాజేందర్ గౌడ్, నర్సింహా రావ్, కైసార్ పాషా, నాజిర్, శివ రెడ్డి, అడ్వకేట్స్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**• యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**

**• ఏఎస్ఐ సూర్యనారాయణ చారి**

**• హెడ్ కానిస్టేబుల్ భీమ్ రెడ్డి**



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీస్‌లు

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): దోమ మండల కేంద్రంలో ఆటో స్టాండ్ దగ్గర సైబర్ నేరాలపై, కొత్త చట్టాలపై అవగాహన కల్పించిన దోమ పోలీసులు. సైబర్ నేరాలతో పాటు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోమ ఏఎస్ఐ సూర్యనారాయణ చారి, హెడ్ కానిస్టేబుల్ భీమ్ రెడ్డిలు తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని ఆన్ లైన్ ద్వారా ఎంతోమంది మోసపోతున్నారని, ఆన్ లైన్ ద్వారా ఎవరైనా మీకు ఫోన్ చేసి మీ ఫోన్ నెంబర్ కు డబ్బులు గెలుపొందడం జరిగిందని ఓటిపి చెప్పండి అంటే చెప్పొద్దని సూచించారు. మీ నెంబర్‌కు వచ్చిన ఓటీపీ చెప్పడం ద్వారా మీకు సంబంధించిన బ్యాంకు వివరాలు వ్యక్తిగత వివరాలు వారికి వెళ్తాయని దీంతో మీ అకౌంట్లోని డబ్బులు పోతాయని విషయాన్ని గ్రహించాలన్నారు. అదేవిధంగా చైన్ స్నాచింగ్ దొంగల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులతో మీ వద్దకు వచ్చి మాట్లాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత విద్యార్థులు ఆన్ లైన్ గేమ్‌లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల పట్ల గౌరవంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలకు అందరు పాటించాలని, ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలికారు ఇతర వాహనదారులు సీట్ బెల్ట్ ను తప్పకుండా ధరించాలి అన్నారు. అతివేగం కన్నా ప్రాణం ముఖ్యమైన విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని సూచించారు. ఎక్కడైనా దొంగతనాలు జరిగిన అపరిచిత వ్యక్తులు సంచరించిన వెంటనే 100 సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బంది. ఇరాలాల్, నారాయణరెడ్డి, ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలు చేపట్టాలి

**• వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్**



కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఆగస్టు07) : స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలకు అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తోందని, వినూత్న ఆవిష్కరణ దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ఏర్పాటు చేసిందని, గృహిణి నుండి పాఠశాలలు, కళాశాలల స్థాయి విద్యార్థులు, విద్యావేత్తలు, వ్యవసాయదారులు ఎవరైనా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనవచ్చున్నారు.స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలు పంపించే అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తుందని తెలిపారు.

# విద్యార్థినులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలి



పోలీస్‌స్టేషన్‌లో వినతి పత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థినిలు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 7): కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర విద్యార్థినులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కళాశాల విద్యార్థినిలతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు వినతి పత్రం అందించారు. కళాశాల దగ్గరికి ఆకతాయిలు రాకుండా చర్యలు తీసుకోవాలని, షీ టీమ్ ఏర్పాటు చేసి ప్రతీ రోజు పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కొడంగల్ ఇంచార్జ్, జిల్లా కమిటీ సభ్యుడు రాజు, కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనంతో పకృతి పరవశించి సమృద్ధిగా వర్షాలు

**• స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి • మండల ఎంపీఓ కరీం**



స్వచ్ఛదనంపచ్చదనంలో మొక్కలు నాటుతున్న ఎంపీవో కరీం

కుల్కచర్ల మేజర్ న్యూస్ (ఆగస్టు 07): స్వచ్ఛదనం పచ్చదనం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని ఎంపీఓ కరీం అన్నారు. మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలోని పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛదనం పచ్చదనం ప్రతి ఒక్కరూభాగస్వా ములై మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత సైతం తీసుకోవాలని ఆయన తెలిపారు. స్వచ్ఛదనంపచ్చదనంతో పకృతి పరవశించి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిసంజీవ్ కుమార్, పాఠశాల అధ్యాపక బృందం ఉపాధి హామీకూలీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జావలిన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-07) : సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో బుధవారం నుంచి ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర 3వ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఇండియా, జాతీయ జావలిన్ డే సెలబ్రేషన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రమావత్ రాజేష్, చిట్టోజు ఈశ్వర్, ఈదులకంటి హారిక పాల్గొన్నారు. గత నెల 29న నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో 18 సంవత్సరాలలోపు బాలుర జావలిన్ త్రో విభాగంలో 10వ తరగతికి చెందిన చిట్టోజు ఈశ్వర్, 16 సంవత్సరాల విభాగంలో 10వ తరగతికి చెందిన రమావత్ రాజేష్, 14 సంవత్సరాల బాలికల విభాగంలో 9వ తరగతికి చెందిన ఈదులకంటి హారిక ఎంపికయ్యారు. ఈ మేరకు ముగ్గురు విద్యార్థులను పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మల్యాల యాదగిరి మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రత్యేక శిక్షణను అందిస్తున్నామన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమ పాఠశాలలో కొదువలేదన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారుల పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతను ఇస్తున్నాయన్నారు. జాతీయ స్థాయిలో జరుగుతున్న జావలిన్ త్రో క్రీడలో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరుచాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల నుంచి జావలిన్ త్రో క్రీడల్లో తమ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు పాల్గొనడం తమకు ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు క్రీడా దుస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, మాజీ ఎంపీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్, నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 7) ః కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు అకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని రామన్నగూడ గ్రామం మాజీ సర్పంచ్ ఎన్.లావణ్యశంకర్‌తో పాటు మరో 50మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు సున్నపు వసంతం, ఎం.కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, నాయకులు బండారు



ఆగిరెడ్డి, పెంటయ్యగౌడ్, ప్రభాకర్, శ్రీశైలం, వితలయ్య, రాంరెడ్డి, నర్సింలు, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వాజిత్, తాజ్, రషిద్, మల్లేష్, రవి, మధుసూదన్‌రెడ్డి, షబ్బీర్, మహేందర్, అనిల్, చింటు, రోహిత్, నాగరాజు, రవి, బాలయ్య, ఉస్మాన్, రవి తదితరులు ఉన్నారు.

## మాడ్గుల మీదుగా గిరికొత్తపల్లికి ఆర్టీసి బస్సును పునరుద్ధరించాలి

### - యువజన కాంగ్రెస్ నాయకులు గోరటి కార్తీక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): గ్రామస్థులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల సౌకర్యార్థం తమ గ్రామం నుండి ఇర్విన్, బ్రాహ్మణపల్లి, మాడ్గుల, మాల్ మీదుగా హైద్రాబాద్‌కు గతంలో నడిపిన ఆర్టీసి బస్సును పునరుద్ధరించాలని గిరికొత్తపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు గోరటి కార్తీక్ కోరారు. గతంలో తమ గ్రామానికి బిటరోడ్డు లేని సమయంలోనే విద్యార్థులు, ప్రజలందరికి అనుకూలంగా ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం మూడుగంటల వరకు అధికారులు ఆర్టీసి బస్సును నడిపి ప్రస్తుతం ఇర్విన్ నుండి గిరికొత్తపల్లికి బిటిరోడ్డు నిర్మించి యేండ్లు గడుస్తున్నా ఆర్టీసి అధికారులు బస్సును పునరుద్ధరించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామంలో బుధవారం గోరటి కార్తీక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గిరికొత్తపల్లి గ్రామానికి ప్రస్తుతం కేవలం నైటవుట్ సర్వీస్‌గా కల్వకుర్తి ఆర్టీసి డిపోకు చెందిన ఒక బస్సును నడుపుతున్నారని, దీంతో రైతులు, పాడిరైతులకు కొంతమేర అనుకూలంగా వున్నప్పటికి గిరికొత్తపల్లి నుండి ఇర్విన్, ఆమనగల్లు, మాడ్గుల, మాల్, ఇబ్రహీంపట్నం, హైద్రాబాద్ వంటి దూరప్రాంతాలలో ఉన్న పాఠశాలలు, కళాశాలలకు వె ళ్ళి తిరిగి ఇండ్లకు చేరుకోవడానికి విద్యార్థినీ, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం గతంలో మాదిరిగా ఉదయం 8గంటలకు, అదేవిధంగా ఇండ్లకు చేరుకోవడానికి సాయంత్రం వేళల్లో ఆర్టీసి బస్సును పునరుద్ధరించాలని కల్వకుర్తి ఆర్టీసి డిపో మేనేజర్‌కు గ్రామస్థులు పలుమార్లు విన్నపించినా పట్టించుకోవడం లేదని కార్తీక్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామస్థులు, విద్యార్థుల ఇబ్బందులను తొలగించేలా ఆర్టీసి బస్సులను పునరుద్ధరించేలా చర్యలకు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్థుల తరపున ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించినా సమస్య పరిష్కరించబడలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆర్టీసి అధికారులు ప్రత్యేక చొరవచూపి గిరికొత్తపల్లికి గతంలో మాధిరిగా ఆర్టీసి బస్సులను పునరుద్ధరించాలని గోరటి కార్తీక్ కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు దళితులకు అండదండ... కెఎల్ఆర్

★ దళితుల భూములు దళితులకే చెందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తది

బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 07): దళితుల భూములు దళితులకు చందే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని, కాంగ్రెస్ పార్టీ దళితులకు ఎప్పుడు అండదండగా ఉంటుందని కేఎల్ఆర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పెద్ద చెరువు సమీపంలో ఉన్న దళితుల భూములను బుధవారం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తోపాటు మహేశ్వర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చేన్న గారి లక్ష్మారెడ్డి పర్యవేక్షించి అల్మాస్గూడ కోమటికుంట లో భూములను, మీరుపేట్లో నున్న 46, 61 సర్వే నెంబర్ల దళితుల భూముల ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కేఎల్ ఆర్ మాట్లాడుతూ.. దళారులు ఎవరైనా హరిజన, గిరిజన భూములలో చొరబడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా రెవిన్యూ మరియు పోలీసు అధికారులకు ఆదేశించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలు గాని పట్టా కాగితాలు గాని ఎటువంటివి చెల్లవని తెలిపారు. ఎల్లప్పుడూ దళితులకు కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని అన్నారు. దళితుల భూములు దళితులకు చెందే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి వారిని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... నేను హుడా చైర్మన్ గా ఉన్నప్పుడు మీర్పేటలోని దళితులు 46, 61 సర్వే నెంబర్లు వ్యవసాయానికి ఆ రోజు ఒక భావి తవ్విచ్చి మోటార్ ఇప్పించడం జరిగినదని ఆరోజు నుండి ఇప్పటివరకు దళితులంతా భూములపై



వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించారని అన్నారు. గత కొంత కాలం నుండి ఆ భూములపై వేరే వారు దళిత ల పై నుండి ఆక్రమించుకొని కొంతమంది వాటిపై నిర్మాణాలు చేయడం జరిగినది వీటిన్నింటిని తొలగించి దళితుల భూములు దళితులకు చెందే విధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, జగన్, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్ర మంతో కార్పోరేషన్‌ను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతా : మేయర్ మద్దెల లతాప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌ను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కార్పోరేషన్ పరిధిలోని 9, 17, 21 వ వార్డులలో రోడ్లపై ఉన్న గుంతలు, వెట్‌మిక్స్ మెకాడంతో నింపుటను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని కార్పోరేషన్‌లో విజయవంతం చేస్తున్నట్లు వివరించారు. గత మూడు రోజులు కార్యక్రమం ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించామన్నారు. ప్రజల సహకారంతో మరో రెండు రోజుల పాటు పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర, డీఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్‌కుమార్, వార్డు ఆఫీసర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు అనుచర వర్గానికి మేము సహకరించము

### -టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 07) : అధికారం అనుభవించడం కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు పార్టీలో చేరుతున్న ఆయన అనుచరులకు ఎట్టి పరిస్థితుల్లోనూ మేము సహకరించేది లేదని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్ అన్నారు. బుధవారం ఆయన శంషాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ అధికారం ఎక్కడుంటే అక్కడకి వెళ్లి తమ పనులు చక్క పెట్టుకోవడం నైజంలా ఎంచుకున్న వారికి స్వప్రయోజనాల కోసం కోసం అధికార పార్టీలో చేరారని విమర్శించారు. అక్రమాలపై గతం నుంచి నికార్సుగా పోరాటం చేస్తున్నామని అలాంటి వారికి తాము ఎలా సహకరిస్తామని ప్రశ్నించారు. శంషాబాద్ మండలంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు కొల్లగొట్టారని ఆరోపించారు. శంషాబాద్ మండలంలో అవినీతిపై పోరాటం చేస్తుంటే తనపై కూడా కేసులు పెట్టి వేధింపులకు గురిచేసిన భయపడ లేదని అన్నారు. రాజేంద్రనగర్ అభివృద్ధి పేరు చెప్పి అధికార పార్టీలో చేరడం ఒక బూటకం నాటకం అని తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే అక్కడి నుంచి జంప్ ఆ పార్టీలో చేరారని తెలిపారు. అక్రమాస్తులు బయటపడతాయని ఉద్దేశంతో అప్పుడు ఆ పార్టీలో చేరి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇక్కడ చేరారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కరుడుగట్టిన సిద్ధాంతాలను నమ్మి పనిచేస్తున్న పార్టీ అని ఇలా అక్రమ మార్గాల ద్వారా పార్టీలోకి వచ్చినవారు ఎలా భరిస్తారని ప్రశ్నించారు. పార్టీ కోసం కార్యకర్తలు అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని పార్టీని నిలబెట్టి ముందుకు నడిపిస్తే వారి నోటికాడి ముద్దను కాజేసే ఉద్దేశంతో పార్టీలోకి వచ్చారన్నారు. ఇలాంటి వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించబోయేది లేదని తెగేసి చెప్పారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయన అనుచర వర్గం చేస్తున్న అవినీతి రాజకీయాలపై తాను ఎల్లప్పుడూ పోరాటానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి : కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రత్యేక దృష్టితో చేపడు తుం దని ప్రజలు భాగ స్వా ములు కావాలని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో కౌన్సిలర్ ఉషారాణి పర్యటించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, పైపులైన్, నల్ల కనెక్షన్ తదితర కనెక్షన్ సమస్యలను కౌన్సిలర్ పర్యటించి పరిశీలించారు. ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటున్నారు. వార్డులో కాలువలు, నీరు నిలిచే ప్రాంతాలను పూడ్చేశామని, గతంలో ఈ పనులన్ని పూర్తి కావడం జరిగిందని వివరించారు. ప్రజలు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా మన పరిసరాలతో మన ఆరోగ్యాన్ని కాపాడుకున్న వారమవుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మంజుల, మీనాక్షి, సోని, జనార్ధన్, కాంట్రాక్టర్ మల్లయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజంకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

● జిల్లా సైబర్ క్రైం డిఎస్‌పి ప్రశాంత్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సైబర్ క్రైం డిఎస్‌పి ప్రశాంత్ రెడ్డి

వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): ప్రతి ఒక్కరు మారకద్రవ్యలను వ్యతిరేకంగా పోరాడినప్పుడే మారకద్రవ్య రహిత సమాజం ఏర్పాటు చేయవచ్చు అని జిల్లా సైబర్ క్రైం డిఎస్‌పి ప్రశాంత్ రెడ్డి, తెలంగాణ య్యాంటి నార్కోటిక్ బ్యూరో డిఎస్‌పి పుష్పన్ కుమార్, ఇన్స్పెక్టర్ రాము అన్నారు. బుధవారం వికారాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ. నాగరాజు ఆధ్వర్యంలో ఎస్‌ఏపి కాలేజ్‌లోని విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిజిఎఎన్‌బి డిఎస్‌పి పుష్పన్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు మారకద్రవ్యల తీసుకుంటే కలిగే నష్టలపైన ప్రతి ఒక్కరికి అవగాహనా కల్గి ఉండి, స్నేహితులు, బంధువులు, గ్రామస్థులకు ప్రతి ఒక్కరికి అవగాహనా కల్గించాలన్నారు. ప్రతి ఒక్కరు మారకద్రవ్యలను వ్యతిరేకంగా పోరాడినప్పుడే మారకద్రవ్య రహిత సమాజం ఏర్పాటు చేయవచ్చు అన్నారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను సేవించిన, సేకరించిన, వ్యాపారం చేసిన పోలీస్ అధికారులకు తెలియజేయాలన్నారు. అనంతరం జిల్లా సైబర్ క్రైం డిఎస్‌పి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... నిరక్ష్యారసులలో కన్నా విద్యావంతులలోనే ఎక్కవగా సైబర్ క్రైం కేసులు నమోదు అవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు సైబర్ క్రైం నేరాలు జరిగే విధానాలపైన అవగాహనా కల్గి ఉండాలన్నారు. ఏ విధమైన సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 హెల్ లైన్ కి కాల్ చేసి తెలియజేయాలని తెలిపారు. సైబర్ నేరాలు జరగకుండా ఉండుటకు అవగాహనా ఒకటే మార్గం అని, ఎవ్వరు కూడా అత్యాశలకు వెళ్లి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దు అని, సైబర్ నేరగాళ్ళు ఎన్నోరకాలుగా ప్రజలను మోసం చేయడానికి చూస్తారని ప్రతి ఒక్కరు వారు మోసం చేసే విధానాల పట్ల అవగాహనా పెంచుకొని స్నేహితులు, బంధువుల తో చర్చించుకోవాలన్నారు. అనంతరం వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ... ఎవ్వరు కూడా గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు. గంజాయి, మారకద్రవ్యల రహిత వికారాబాద్ గా ఏర్పాటులో మనం అందరం కలసి పని చేద్దాం మరియు సైబర్ నేరాలలో జరగకుండా అందరు అవగాహనా పెంచుకోవాలి, ఎవరైనా గంజాయి లాంటి మత్తు పదార్థాలు కల్గి ఉన్న, సైబర్ నేరస్థుల బారిన పడిన తమకు తెలియజేయాలని. ప్రజలకు సహాయం చేయడం లో ఎల్లప్పుడు వికారాబాద్ టౌన్ పోలీస్ అధికారులు ముందు వరసలో ఉంటాం కావున పై విషయాల ఏ విషయం పైన అయినా అవసరం ఉంటే వెంటనే తమకు సంప్రదించవచ్చు అని వికారాబాద్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# న్యాయవాదుల పై పోలీసుల దాడులు సహించేది లేదు

● వికారాబాద్ జిల్లా కోర్ట్ బార్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కోర్ట్ బార్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్

వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): న్యాయవాదుల పై పోలీసుల దాడులు సహించేది లేదని,దాడులు చేసిన పోలీసులను విధుల నుంచి తొలగించాలని వికారాబాద్ జిల్లా కోర్ట్ బార్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ అన్నారు. జనగామ జిల్లాలో న్యాయవాద దంపతుల పై పోలీసుల దాడికి నిరసనగా బుధవారం వికారాబాద్ జిల్లా బార్ న్యాయవాదులు వారి విధులను బహిష్కరికరించి కోర్ట్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ... మానవహారం నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనగామలో న్యాయవాదులు అమృత రావు కవిత దంపతులు ఒక కేసు విషయమై మాట్లాడేందుకు జనగామలోని పోలీసు స్టేషన్ కు వెళ్లి మాట్లాడుతుండగా,అక్కడ ఉన్న ఆ న్యాయవాద దంపతుల పై జనగామ సిఐ రఘుపతి,ఎస్ ఐ తిరుపతి,కాంస్టేబుల్స్ రాజేష్, మనోహర్ ఇతరులు దాడికి పాల్పడ్డారన్నారు.అనవసరంగా ఆ న్యాయవాద దంపతులను పోలీస్టేషన్ లో వేసి కొట్టారన్నారు. ఆ దాడికి నిరసనగా వికారాబాద్ జిల్లా న్యాయవాద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి జనగామ న్యాయవాద దంపతులపై దాడి చేసిన పోలీసులను వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. దానితో పాటు న్యాయవాదుల పై దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా బార్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ అన్నారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సి ఎచ్ వెంకటేష్, ఉపాధ్యక్షుడు సయ్యద్ కయ్యుమ్, బార్ న్యాయవాదులు గోవర్ధన్ రెడ్డి,లవకుమార్,కమల్ రెడ్డి, సంపూర్ణానంద్, మహమ్మద్ రఫీ, జనార్దన్ రెడ్డి , రాజు, శంకరయ్య,శ్రీనివాసరావు, రవీందర్, నాగరాజు,శుక్లవర్ధన్ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి తదితర వికారాబాద్ బార్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం, పచ్చదనం నిరంతర ప్రక్రియ

● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



నాలల శుభ్రతను పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 07) : సమాజంలో స్వచ్ఛదనం, పచ్చదనం నిరంతర ప్రక్రియాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని బంధం కుంటలోకి వచ్చే నాలాలను స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుభ్రపరిచే పనులు బుధవారం కమిషనర్ వేమన రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఈ 5 రోజుల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయి ఇంటి పరిసరాలు శుభ్రపర్చుకోవాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అంటువ్యాదులు దూరమైతాయని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో పూల తొట్లలో, కూలర్లలో, ఇతర ప్రాంతాలలో ఎక్కువ రోజులు నీళ్లు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంట్లోనే తడి పోడి చెత్తను వేరు చేసి చెత్త బండిలో వేయాలని కోరారు. స్వచ్ఛదనం పచ్చదనం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ చంద్రం, సూపర్వైజర్ వినోద్ రెడ్డి, స్థానికులు అల్వాల దర్శన్, బి.రమేష్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో పిఆర్టియుటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



పరిగి రూరల్ న్యూస్ (ఆగస్టు 07): పరిగి మండల పరిధిలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిగి మండల శాఖ పిఆర్టి యుటిఎస్ అధ్యక్షులు కావలి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామాంజనేయులు, నర్సింలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి బుగ్గయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు కావలి శ్రీశైలం మాట్లాడుతూ... వచ్చే మాసంలో డీఎస్సీ ఉపాధ్యాయుల అపాయింట్మెంట్స్ ఇస్తున్న సందర్భంగా ట్రాన్స్ఫర్ అయిన ఉపాధ్యాయులను వారి స్థానాలకు పంపించాలని, జీవో నెంబర్ 11, 12 సవరించి బిఈడి అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పిఎస్ఎచ్ఎం పోస్టు కల్పించాలన్నారు. పదివేల పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. ఫిట్మెంట్ 50% పిఆర్సి ఇవ్వాలని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఇప్పటికి పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే ప్రకటించాలన్నారు. పిఆర్టియు సంఘ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో స్కావెంజర్లను నియమించేందుకు అనుమతులు ఇచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్, రవీందర్, నర్సింలు, సాయిలు, వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్‌లో స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం



మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): స్వచ్ఛ ధనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా దోమ మండల పరిధిలోని కిష్టాపూర్ పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ , ఉపాధ్యాయుల బృందం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లాల్య నాయక్ మాట్లడుతూ... ప్రతి విద్యార్థి పాఠశాలలో మీ ఇంటి దగ్గర ఒక్కొక్క మొక్క నాటడం వలన పర్యావరణాన్ని పరిరక్షిస్తాని ప్లాస్టిక్‌ని నివారించాలన్నారు. వర్షాకాలంలో తరచుగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులందరు జాగ్రత్తగా ఉండాలని ఎక్కువ మొక్కలను నాటడం వలన వర్షాలు అధిక మొత్తంలో పడుతాయన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా చేసుకోవడం ద్వారా అనేక రకాలైన సీజనల్ వ్యాధులను నివారించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా అరుణోదయ విమలక్క పుట్టిన రోజు వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రెండు తెలుగు రాష్ట్రాల చైర్పర్సన్ ప్రజా యుద్ధభేరి ఉద్యమ గాయని అరుణోదయ విమలక్క పుట్టినరోజు వేడుకలు పరిగి పట్టణంలో బహుజన ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు గట్ట్యా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గట్ట్యా నాయాక్ మాట్లాడుతూ... ఎక్కడ ప్రజా ఉద్యమం ఉన్న అక్కడ విమలక్క పాట ఉంటుందని పీడితుల పక్షాన వర్గ పోరాట బాటన ప్రతిఘటన ఉద్యమాన్ని నిర్మించడంలో విమలక్క ముందే ఉంటుందని తెలంగాణ ఉద్యమంలో విమలక్క పాటలేని వేదిక ఉంది అనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. ఆదివాసీ ఉద్యమమైన అట్టడుగు వర్గాల పోరాటమైన ఏ ప్రజా ఉద్యమమైన అక్కడ విమలక్క ఆటపాట ఉంటుందని అన్నారు. విమలక్క పోరాట స్ఫూర్తితోనే ఆదివాసీ హక్కుల తో పాటు బహుజన రాజ్యాధికారం దిశగా మేమంతా పోరాటంలోకి వచ్చామని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితోనే వికారాబాద్ జిల్లా పశ్చిమ ప్రాంతానికి రావలసిన సాగునీరు తాగునీటి కోసం మరొక ఉద్యమం నిర్మించేందుకు రైతులని మహిళలని విద్యార్థులని స్థానిక యువతని కలుపుకొని రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసివచ్చే ప్రజా సంఘాలను మేధావులను బుద్ధి జీవులను కలుపుకొని రూపకల్పన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, రాష్ట్ర నాయకులు రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, అరుణోదయ కళాకారులు రవి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి,మేజర్‌న్యూస్(ఆగస్టు07):మర్పల్లి మండలంలోని దామస్తాపూర్ తండాలో కేతావాట్ జాంకాబాయి అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి జాంకాబాయి అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపించగా మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేశ్ నాయక్ మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో దర్మీయా, సునీల్, ఆరేశ్, సంగమేశ్ తండా వసూలు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధి కి చర్యలు తీసుకోవాలి

● వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఆగస్టు07): మున్సిపల్ పరిధిలోని పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు, 23వ వార్డులలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్సిపల్ లోని వివిధ వార్డుల్లోని మున్సిపల్ పార్కుల అభివృద్ధితోపాటు వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. పార్కుల్లో యోగ బెడ్స్ ను, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా వివిధ పరికరాలను సమకూర్చాలన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, ప్రజలను భాగస్వాములను చేసి వార్డుల వారీగా పారిశుద్ధ కార్యక్రమాలను చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 9వ తేదీన పార్కుల్లో పెద్ద మొత్తంలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 24వ వార్డులోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ సామ్, మామ్ పిల్లల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు బాలామృతం తోపాటు పౌష్టిక ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు పిల్లల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా మేకలగండి లోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువును ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు టి. శ్రీదేవి, ప్రభావతి, రామస్వామి లు పాల్గొన్నారు.

# పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

● జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



కంది పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



వరి నాటును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, పరిగి ఏడిఏ లక్ష్మి కుమారి

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07)ః వాన కాలంలో సాగు చేస్తున్న పంటలను రైతులు విధిగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ రైతులకు సూచించారు. బుధవారం దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, దాదాపూర్ రైతువేదికలను సందర్శించారు. పరిగి వ్యవసాయ సంచాలకులు లక్ష్మి కుమారి తో కలిసి కిష్టాపూర్,బడేంపల్లి,గ్రామాలలో పంట పొలాలను సందర్శించి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా వివిధ పంటలలో చేపట్టవలసిన చీడ పీడల యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం గురించి, రైతులకువివరించడం జరిగింది. ఏ పంట సాగు చేశారో ఆ పంటల ను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి ఏడిఏ లక్ష్మి కుమారి, ఏఈవోలు బాబ్యానాయక్, చెన్నయ్య, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

డిప్యూటీ డిఎమ్ఎచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ



విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న డిప్యూటీ డిఎమ్ఎచ్ఓ విజయలక్ష్మీ



సబ్‌సెంటర్లో రిజిస్టర్ పరిశీలిస్తున్న డాక్టర్ విజయలక్ష్మీ

కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఆగస్టు 07 ) : విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డిప్యూటీ డిఎమ్ అండ్ ఎచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ అన్నారు. బుధవారం కొందుర్గు మండల కేంద్రంలో బిసి హాస్టల్ వసతిగృహాన్ని సందర్శించారు. అదే విదంగా కొందుర్గు మండల పరిధిలోని సబ్‌సెంటర్ శ్రీరంగాపూర్, తంగెళ్ళపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న వ్యాకీనేషన్ సెంటర్లను సందర్శించి సిబ్బందితో కలిసి రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ... బిసి వసతి గృహంలో చెత్త చెదారం లేకుండా పరిశుభ్రతను పాటించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు ఎప్పటికప్పుడు చేతులు సబ్బుతో కడుక్కొని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు. దోమలవల్ల వచ్చే టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు. గురుకుల వసతి గృహంలో ఉన్న 101 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 20 మంది బాలురు కోల్డ్ మరియు ఫీవర్‌తో బాదపడుతున్న వారికి, 16 మంది బాలురు ఎలర్జీకి గురైన విద్యార్థులను గుర్తించి మందులు ఇచ్చారు. వసతి గృహంలో ఉన్న మరుగుదోడ్లను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమృత జోసెప్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, హస్టల్ వార్డెన్ రఘురామ్, లుథియా శ్రీనివాస్, గోపాలకృష్ణ, రాఘవులు తదితరులు పాల్గోన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం పరిశీలించిన అధికారులు



శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఆగస్టు 07) : పూర్వపు చరిత్ర కలిగిన శ్రీపెంద్యాల లక్ష్మీనరసింహస్వామి ఎంతో ప్రతిష్ట పొందింది. బుదవారం కొందుర్గు మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కమిటి చైర్మన్ చెవెళ్ళ కృష్ణయ్య ఆద్వర్యంలో దేవాలయ శాఖ డిప్యూటి ఇంజినీరింగ్ ప్రకాశ్, శివకుమార్‌లు పరిశీలించారు. అనంతరం ఇంజినీరింగ్ అధికారులు శిథిలావస్థకు చేరుకున్న పూర్వకాలపు దేవాలయాన్ని పునరుద్దణ కోసం నమునాను సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,మాదవరెడ్డి, బాల్‌రాజ్,నరసింహులు,అమృ, వేణు, ఆలయ అర్చకులు రాజేష్ , భరత్, గ్రామస్తులు పాల్గోన్నారు.

## గ్రామాలలో స్వచ్ఛతను పాటించాలి

● మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మీ



మొక్కలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

మహేశ్వరం, మేజర్‌న్యూస్(ఆగస్టు 07): గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రతేక్య అధికారి శ్రీలక్ష్మి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్యక్రమం, అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. తుమ్మలూర్ గ్రామ పంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనభర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడీవో పి.శైలజ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపిడివో

## మెడికల్, వైద్య కళాశాలల ఏర్పాటుకు భూసేకరణ పూర్తి

● జిల్లా అడిషనల్ కలెక్టర్, ఆర్‌డీవోకు అంగీకార పత్రం అందజేత



కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 7): కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి శివారులో గల సర్వే నెం.19లో మెడికల్, వైద్య కళాశాలల ఏర్పాటుకు భూ సేకరణ పూర్తయినట్లు వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్‌డీవో శ్రీనివాసరావు తెలిపారు. సర్వే నెం.19 లో మెడికల్, వైద్య కళాశాలల ఏర్పాటుకు భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.10 లక్షలు పరిహారం, 125 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని అధికారులు ఇది వరకే ప్రకటించారు. సర్వే నెం.19లో గల మిగతా 5 మంది రైతులు ఎరన్‌పల్లి శ్రీనివాస్ తదితరులు అంగీకార పత్రం అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు బుస్స చంద్రయ్య, వెంకటయ్య, రైతులు ఉన్నారు.

# లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను రక్షించిన పోలీసులకు కమిషనర్ అభినందన

● లిఫ్టు డోర్లు తెరుచుకోక నలభై నిమిషాల పాటు ఇబ్బంది పడ్డ విద్యార్థులు



విద్యార్థులను రక్షించిన పోలీస్‌లను సన్మానించిన కమీషనర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్ట్,7):లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను పోలీసులు బయటకు తీసుకొచ్చిన ఘటన ఉప్పల్ స్కైవాక్ వద్ద మంగళవారం జరిగింది. ఉప్పల్ రింగ్ రోడ్డు చౌరస్తాలోని స్కైవాక్ లిఫ్టులోకి జ్యోతి, వాసవి, జాన్సన్ అనే ముగ్గురు విద్యార్థులు ఎక్కారు. బయటకి వచ్చేటప్పుడు ఎంతకు డోర్లు తెరచుకోక పోవటంతో దాదాపు నలభై నిమిషాలు లిఫ్టులో ఉండిపోయారు.వెంటనే విద్యార్థులు 100 కు కాల్ చేశారు. సమాచారం అందుకున్న ఉప్పల్ ట్రాఫిక్ , ఎల్ అండ్ టి పోలీసులు వెల్లి లిఫ్ట్ డోర్ పగలగొట్టి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు.ఉప్పల్ స్కైవాక్ వద్ద ఘటనలో మహిళా కానిస్టేబుళ్లు తోటి పురుష సిబ్బందితో పాటు శక్తివంచన లేకుండా శ్రమించి లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకురావడం జరిగిందని కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. ఈ ఘటనలో సమన్వయంతో వ్యవహరించి, ఎంతో శ్రమించి విద్యార్థులను రక్షించిన కానిస్టేబుల్ ర్షూన్సీ , ఇతర కానిస్టేబుళ్లను కమిషనర్ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఉప్పల్ స్టేషన్ హౌజ్ అధికారి ఎలక్షన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ట్రాఫిక్-1 లక్ష్మి మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ నిబంధనలకు అనుగుణంగా రోడ్లు

● ఐడియా ఎస్టేట్స్ సంస్థ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, ప్రవీన్ కుమార్ రెడ్డి



లే అవుట్‌లో రోడ్డు చూపుతున్న డైరెక్టర్లు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 07) : తక్కువగా ఉన్న రోడ్డును ఎక్కువగా చూపి ఎన్‌ఓసిలు తెచ్చి అపార్టుమెంట్ల నిర్మాణం చేపడుతున్నామని వస్తున్న ఆరోపణలో ఎలాంటి వాస్తవాలు లేవని ఐడియా ఎస్టేట్స్ సంస్థ డైరెక్టర్స్ ఎన్.రవీందర్ రెడ్డి, బి.ప్రవీన్ కుమార్ రెడ్డిలు ఖండించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని ఐడియా ఎస్టేట్స్ సంస్థ కార్యలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో పైన తెలిపిన



రోడ్డు కొలతలు తీస్తున్న దృశ్యం.

ఆరోపణలను ఖండించారు. ఈ మేరకు సర్వే నంబర్ 10, 11, 12 లే అవుట్‌లను ప్రదర్శించి, పాత్రికేయూల ఆధ్వర్యంలో రోడ్డు కొలతలు తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ హెచ్ఎండిఏ నిబంధనల మేరకు 40 అడుగుల రోడ్డు ఉన్నదని, ఎక్కడా హెచ్ఎండిఏ నిబంధనలు అతిక్రమించలేదని గుర్తు చేశారు. అపార్ట్‌మెంట్లు నిర్మించినప్పుడు వివిధ స్థాయిలో అధికారులు సైట్‌ను సందర్శించి ఎన్‌ఓసిలు ఇస్తారని, ఇలాంటి అసత్య ఆరోపణలు సరికాదని అన్నారు. సంస్థ నిబంధనల మేరకే అపార్ట్‌మెంట్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 07)ః దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన పొట్ట అమృతమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అయినాపూర్ ఆశన్న గౌడ్ కోరిక మేరకు వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో వచ్చిన 27,000 వేల రూపాయల సీఎంఆర్ ఎఫ్ చెక్కును ఈడిగి ఆశన్న గౌడ్ గారు పొట్ట అమృతమ్మకు అందజేశారు. ఈ సందర్భంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశన్న గౌడ్ మాట్లాడుతూ అయినాపూర్ గ్రామంలో ఆసుపత్రిలో ఎవరైనా చికిత్స పొందిన ఆసుపత్రికి సంబంధించిన బిల్లులు అందజేస్తే సి ఏం ఆర్ ఎఫ్ నుండి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో ఆసుపత్రికి ఖర్చు అయినటువంటి డబ్బులు ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడిగి రవికుమార్ గౌడ్, నల్ల సాయిలు, మేకల శ్రీను, నల్ల రాజు, ఎర్ర రాములు, బుసని కృష్ణ, నల్ల నర్సింలు,



గొల్ల మైభయ్యా, పొట్ట వెంకట్ రాములు, పొట్ట వెంకట్, సలాం, పొట్ట అంజిలయ్య, పొట్ట రాములు, బొర్ర శివయ్య, పొట్ట ఇసువయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న డిపిఓ జయసుధ



మొక్కలు నాటుతున్న జిల్లా పంచాయతీ అధికారిని జయసుధ

దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 07)ః స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మోత్కూరు గ్రామంలోని శానిటేషన్, అవెన్యూ ప్లాంటేషన్, ప్రాథమిక పాఠశాల నందు మొక్కలు నాటే కార్యక్రమానికి డిపిఓ జయసుధ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం అంగన్వాడి సెంటర్ లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి ఒక్కరు అంగన్వాడి సెంటర్‌లో ఇస్తున్నటువంటి మధ్యాహ్న భోజనము పాలు గుడ్లు బాలామృతం వైద్య సిబ్బంది



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

అంగన్వాడీల సూచనల మేరకు పోషక విలువలు ఉన్నటువంటి భోజనాన్ని తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఎలాంటి రోగాలు లేకుండా ఉంటారని జిల్లా పంచాయతీ అధికారి జయసుధ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు, ఎంపీఓ సోమలింగం ఎంఈఓ, హరిచంద్ర, పంచాయతీ కార్యదర్శిచందు, ఆశ వర్కర్ల, అంగన్వాడి టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెర్ల తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసురాంకు ఆత్మీయ వీడ్కోలు



ఉపాధ్యాయులు వాసురాంను సన్మానిస్తున్న దృశ్య

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07)ః ప్రాథమిక పాఠశాల చెర్లతండా పాఠశాలలో బదిలీపై వెళ్లిన వాసురామ్ ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. వాసురం సుమారు 9 సంరాలు విధులను నిర్వహించి బదిలీపై వెళ్లారు. బుధవారం చెర్లతండా పాఠశాల ఉపాధ్యాయుల బృందం గ్రామ ప్రజలు, విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వాసురం మాట్లాడుతూ... నేను చదువు నేర్పిన విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నారని ఈ పాఠశాల నుండి బదిలీ పై వెళ్తున్నందుకు చాలా బాధగా ఉందన్నారు. ఈసమావేశానికి ముఖ్యదిథిగా కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్యానాయక్, హాజరై మాట్లడుతూ...టీచర్ల కు బదిలీలు సహజం అని మనం ఏస్కూల్ పనిచేసిన విద్యార్థులకు మార్గదర్శనీగా ఉండాలని విద్యార్థులకు న్యాయం చేయడంలో ఎక్కడ వేనకడుగు వేయరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమయ్య, బ్రహ్మణ్ పల్లి ప్రధానోపాధ్యాయులు,వెంకటరెడ్డి, మెట్టుగడ్డ తండా ప్రధానోపాధ్యాయులుసతీష్, బల్ రాజ్, రఘువీర్, రాకేష్, సీఆర్ పీ రెడ్యానాయక్ అంగన్వాడీ టీచర్ కమల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానం



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07)ః తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని ప్రతి తల్లి బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు ఇవ్వాలని మొరంగ పల్లి మల్లారెడ్డి గూడెం అంగన్వాడి టీచర్స్ సుజాత జయప్రద అన్నారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగామొరంగ పల్లి సబ్ సెంటర్ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్వాడి అద్వేర్యంలో జరిగిన తల్లుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే బిడ్డకు ఇవ్వడం వల్ల అన్ని పోషకాలు లభిస్తాయని అన్నారు. అందువల్ల పుట్టిన బిడ్డ వ్యాధుల నుండి సురక్షితంగా కాపాడబడుతుందని అన్నారు. తల్లి పాలు బిడ్డ మెదడు అభివృద్ధికి సహాయపడడంతో పాటు త్వరగా జీర్ణం అవుతుందని,ముఖ్యంగా బిడ్డకు తల్లికి మధ్య అనుబంధాన్ని పెంచుతుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డ ఆరోగ్యంతో పాటు తల్లి ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి ఉపాధ్యాయులు రంగారెడ్డి, తల్లులు అంగన్వాడి టీచర్స్ జయప్రద, సుజాత, ఏఎన్ఎం భారతి, ఆశ వర్కర్, జయమ్మ, యాదమ్మా, గర్భిణీ, బాలింతలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి చెల్లాపూర్‌లో బొడ్రాయి ప్రతిష్టాపనకు ఆహ్వానం

● పత్రికను అందజేసిన మాజీ జడ్పీటీసీ పకిరప్ప



మాజీ ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న నాయకులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 07)ః మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో ఈ నెల 10, 11వ తేదీలో రెండు రోజులుగా జరిగే బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమనికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పకిరప్ప, మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, కోట్ల యాదగిరి, కోలుముల రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి : బీజేఎంపీ కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : పరిసరాల పరిశుభ్రతపై చిన్నప్పటి నుంచే అవగాహనను కలిగి ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని ఎస్ఎంపీ ఇంటర్నేషనల్ స్కూల్లో సానిటేషన్, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ ఉపయోగం వల్ల నష్టాలు, హరితహారం, వీధికుక్కలపై చర్యలు అంశాలపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మొదటి, రెండవ బహుమతులను కమిషనర్ అందజేశారు. వ్యాసరచన పోటీల్లో కృష్ణయాదవ్, ధనుష్, సృజనరెడ్డి, రింశీ, సంజన సింగ్, సరోజ్‌కుమార్‌వత్, వక్తృత్వ విభాగంలో రిదామేరజ్, అబ్దుల్ హకీం, సోఫియా రాచల్, శ్రీహనిలు బహఉమతులను గెలుపొందారు. బహుమతులు గెలుపొందిన విద్యార్థులను కమిషనర్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఎంతో చొరవతో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల స్థాయి నుంచే ఈ అంశాలపై అవగాహనను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అందులో భాగంగానే ఇలాంటి పోటీలు నిర్వహించడ ం జరిగిందని, విద్యార్థులందరూ చక్కటి ప్రతిభ కనబరిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంపీ పాఠశాల చైర్మెన్ ప్రభాకర్‌రెడ్డి, కరస్పాండెంట్ పి.చంద్రకళ, అడ్మిన్ డైరెక్టర్ శ్వేతారెడ్డి, భవ్యారెడ్డి, దివ్యారెడ్డి, జేసుదాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష బిల్ కలెక్టర్ నరేందర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సన్మానం



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-07) : పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలి అయిన ఉపాధ్యాయులు ఉమారాణి, రాణి, జగన్మోహన్‌కు బుధవారం పాఠశాలలోఆత్మీయ వీడ్కోలు సన్మానం వేర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిఫల్ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరై బదిలి ఉపాధ్యాయులను పూల మాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిదన్నారు. ఈ వృత్తిలో ఉన్న సంతృప్తి మరే వృత్తిలో లభించదన్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దుతూ దేశానికి ఎంతో మంది మేధావులను అందించే ఉపాధ్యాయుల రుణం తీర్చుకోలేనిదన్నారు. విద్యార్థుల ఎదుగుదల పట్ల ఉపాధ్యాయులు తీసుకునే కేరింగ్ వారి భవిష్యత్తుకు పునాదులు వేస్తుందన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయుల మార్గనిర్దేశకత్వంమే కీలకం అన్నారు. చాలా సంవత్సరాలుగా తమ గ్రామ పాఠశాలలో విధులు నిర్వహిస్తు సేవలు అందించిన ఉపాధ్యాయులకు ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జోర్క గీతశ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయం హర్షదాయకం

**★ఇద్దరి కంటే ఎక్కువమంది పిల్లలున్నా స్థానిక ఎన్నికల్లో పోటీచేయవచ్చన్న ఏ.పి ప్రభుత్వ నిర్ణయం అభినంధణీయం**

**★ఏ.పి మాధిరిగా తెలంగాణలో సైతం అట్టి జీవోను రద్దుచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలు ఉన్నవాళ్ళు పోటీకి అనర్హులుగా అప్పట్లో తెచ్చిన జీవోను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దుచేయడం హర్షణీయమని మాడ్గుల మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాధిరిగానే తెలంగాణలో సైతం అట్టి జీవోను వెంటనే రద్దుచేసి స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపాలిటి, పట్టణాభివృద్ధి, పంచాయతి, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ ఉన్నవారు పోటీచేసేందుకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో బుధవారం మాజీ జడ్‌పిటిసి రవితేజ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయంలో తెచ్చిన చట్టం మూలంగా పేదల అభ్యున్నతికి పాటుపడాలన్న తపన, ప్రజలకు నిస్వార్ధంగా సేవలందించాలన్న సంకల్పం కలిగిన అనేకమంది ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీచేయలేకపోయినట్లు తెలిపారు. ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలున్నవారు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేలా జీఓను రద్దుచేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చ ం ద్ర బా బు నా య ు డ ు, మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం ఈ జీఓను రద్దుచేసి ప్రజలకు సేవచేసే అవకాశం అందరికి కల్పించాలని రవితేజ కోరారు.



## ప్రభుత్వ అన్ని పాఠశాలలో నిర్వహణ చేపట్టాలి : మేయరు

**★కార్పొరేషన్ కమిషనర్ ప్రజాప్రతినిధులు, డిప్యూటీ మేయర్, మేయర్**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 07): మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనతో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రభుత్వ అన్ని పాఠశాలలో నిర్వహణ చేపట్టాలని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రభుత్వ అన్ని పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు ముఖ్య సిబ్బందితో ప్రజా ప్రతినిధులు కార్పొరేషన్ అధికారులతో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మేయర్ పారిజాత మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనతో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కౌన్సిల్లో తీర్మానం చేసినటువంటి పాఠశాలల నిర్వహణ కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని త్వరలోనే సిబ్బంది కేటాయించి అన్ని పాఠశాలల నిర్వహణ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ జీ రఘు,డి ఈ జ్యోతి రెడ్డి, ఎంఈఓ కృష్ణయ్య, ఏ ఈ ఈ వినీల్ గౌడ్, కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలం

**- స్వచ్చంద సంస్థలు ముందుకు వచ్చి అభివృద్ధి చేపడుతున్న వైనం -సరిపడా సిబ్బంది లేక విద్యార్థుల అవస్థలపై కార్పొరేటర్ నిఖిలా సంగారెడ్డి ఆవేదన**




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛంద సంస్థలే కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నాయని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కిస్మత్‌పూర్ కార్పొరేటర్ నిఖిలా సంగారెడ్డి ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా సిబ్బంది లేకపోవడంపై ఆమె స్పందించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను ఏర్పాటు చేయకపోవడంతో విద్యాభ్యాసాన్ని విద్యార్థులు ఎలా పూర్తి చే స్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు దయనీయ స్థితిలో ఉన్నాయన్నారు. కోట్ల రూపాయలను ప్రభుత్వ పాఠశాలల కోసం వెచ్చిస్తున్నప్పటికీ విద్యార్థులను తీర్చిదిద్దే ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి సారించకపోవడం బాధకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుకుంటారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై సవితి తల్లి ప్రేమను పాలకులు చూపడం బాధకరమన్నారు. కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ ప్రాంతంలో ఉన్న ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో 160 మంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. సరిపోను ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు సరైన బోధన అందడం లేదన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు విద్యాశాఖ అధికారులకు తెలిపినా వారు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో వాస్తవం వేరేలా ఉందని ప్రజలు అంటున్నారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరితే స్వచ్ఛంద సంస్థల సహకారంతో నూతన భవనం నిర్మించుకున్నామని అన్నారు. కనీసం విద్యార్థులకు మెరుగైన బోధన అందించడానికి ఉపాధ్యాయులను కూడా ప్రభుత్వం కల్పించకపోతే ఎలా అని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కిస్మత్‌పూర్ ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు.



## యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 07):యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్, పహాడీ షరీఫ్ గ్రామం, మామిడిపల్లి రోడ్డు దగ్గర నివాసముంటున్న మొహమ్మద్ ఉస్మాన్ సోదరి మరణించినందున అతని మేనల్లుడు 17 సంవత్సరాల అహ్మద్ పాషా, అతనితో అతని ఇంట్లో ఉంటున్నాడు. జడ్పిహెచ్ఎస్ పాఠశాల పహడి షరీఫ్ లో పదవ తరగతి వరకు చదివి ప్రస్తుతం ఇంటివద్దె ఉంటున్నాడు.ఈనెల 6న ఉదయం 7:45 గంటలకు ఉస్మాన్ పని నిమిత్తం బయటికి వెళ్ళాడు.ఆ సమయంలో అతని భార్య, పిల్లలు అతని మేనల్లుడు ఇంట్లో ఉన్నారు. అదేరోజు ఉదయం 8:30 గంటలకు అతని మేనల్లుడు ఇంటి నుంచి బయటికి వెళ్లి ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదు. అతని మేనల్లుడు గురించి చుట్టుపక్కల ప్రాంతాల బంధువుల వద్ద వెతికిన ఫలితం లేకపోయింది. కావున తగు చర్యలు తీసుకోవాలని మొహమ్మద్ ఉస్మాన్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## టియుడబ్లుజె (ఐజెయు) మండల అధ్యక్షులుగా చాట్ల యాదగిరి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): మాడ్గుల మండల కేంద్రంలో బుధవారం టియుడబ్లుజె (ఐజెయు) మండల గౌరవాధ్యక్షులు చంద జంగయ్యగుప్త (ఈనాడు) అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. అనంతరం టియుడబ్లుజె (ఐజెయు) మాడ్గుల మండల నూతన అధ్యక్షులుగా చాట్ల యాదగిరి (నవతెలంగాణ)ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతగా నిర్వర్తించి యూనియన్ జిల్లా అధిష్టాన మార్గదర్శకాల మేరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో టియుడబ్లుజె (ఐజెయు) జిల్లా కార్యవర్గసభ్యులు గౌని నర్సింహ్మాగౌడ్ (మనతెలంగాణ), సిరుసవాడ చంద్రశేఖర్‌ప్రజాపతి (వార్త), రాచాలపల్లి నర్సింహ్మా (సూర్య) పాల్గొన్నారు.

## నల్లజెర్వు గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు కాంగ్రెస్ నాయకులు వద్దేపల్లి నవీన్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కసిరెడ్డిని కలిసి సమస్యలను విన్నపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా నల్లజెర్వు గ్రామపంచాయతిలో ప్రజా ఇబ్బందులను దూరం చేసేలా అవసరమైనచోట్ల సిసిరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, మరమత్తులకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరినట్లు నవీన్‌గౌడ్ తెలిపారు. తమ వినతిపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి గ్రామాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని భరోసానిచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేసినవారిలో మాజీ వార్డుసభ్యులు బోదాసు కల్పనశ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు నీల కృష్ణయ్య, మల్లయ్య, కట్ట జంగయ్య, లక్ష్మయ్య తదితరులున్నట్లు నవీన్‌గౌడ్ వివరించారు.

## మ్యాథ్ హక్ 2.0ని ప్రకటించిన మ్యాథ్, ప్రీమియర్ హ్యాకథాన్‌ను ప్రకటించిన మ్యాథ్




హైదరాబాద్,మేజర్ న్యూస్: మ్యాథ్ (మెషిన్ లెర్నింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ హబ్) బుధవారం రోజు మ్యాథ్ హక్ 2.0ని ప్రకటించింది. ఈ 36-గంటల ఏ1-కేంద్రీకృత హ్యాకథాన్ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే గ్లోబల్ ఏ1 ఇన్నోవేషన్ సమ్మిట్ 2024కి దారితీసే కార్యక్రమాల శ్రేణిలో భాగం. మ్యాథ్ అనేది ఏ1, ఏం ఎల్ టెక్నాలజీలకు మార్గదర్శక కేంద్రం డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ టీ హబ్ మధ్య సహకార ప్రయత్నం. మ్యాథ్ హక్ 2.0 తెలంగాణ ప్రభుత్వం అందించిన రియల్ టైం సవాళ్లను పరిష్కరించడానికి ఏ1, ఎమ్ఎల్ లోని విద్యార్థులు, స్టార్టప్‌లు డెవలపర్‌లకు సాధికారత కల్పించడానికి రూపొందించబడింది.టాలెంట్ ఫ్రమ్, ఐడీ ల్యాబ్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించబడిన ఈ హ్యాకథాన్‌లో 20,000 అప్లికేషన్ల నుండి 50 పైగా తుది జట్లను ఎంపిక చేస్తారు. గ్లోబల్ ఏ1 ఇన్నోవేషన్ సమ్మిట్ ( 2024) సందర్భంగా సెప్టెంబర్ 5న ఫైనల్ పిచ్‌లో ఈవెంట్ ముగుస్తుంది. హ్యాకథాన్ టీ హబ్ వద్ద ప్రారంభమవుతుంది, ఇక్కడ పాల్గొనేవారు అనుభవజ్ఞులైన కార్పొరేట్ నాయకులు, విజయవంతమైన వ్యవస్థాపకుల మార్గదర్శకత్వం నుండి ప్రయోజనం పొందుతారు. ఈ మెంటర్‌షిప్ అమూల్యమైన అంతర్దృష్టులను అందిస్తుంది. స్టార్టప్‌లు వారి ఆలోచనలు పరిష్కారాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. గెలుపొందిన జట్లకు తెలంగాణ ప్రభుత్వం అందించిన రియల్ టైం వరల్డ్ కేసేస్ పై పని చేయడానికి ప్రత్యేక అవకాశాలు ఉంటాయి, గణనీయమైన ప్రైజ్ మనీ కోసం పోటీపడతాయి. అదనంగా, మొదటి ముగ్గురు విజేతలు మ్యాథ్
లో ఉచిత ఇంక్యుబేషన్‌ను అందుకుంటారు. వనరులకు ప్రాప్యత వారి ఆవిష్కరణలను మరింత అభివృద్ధి చేయడానికి మద్దతు పొందుతారు. మ్యాథ్ సిఈఓ, రాహుల్ పైత్ మాట్లాడుతూ,ఇది ఏ1 భవిష్యత్తును రూపొందించే ఆవిష్కరణ, సహకారం రూపాంతర ఆలోచనలకు కేంద్రంగా ఉపయోగపడుతుంది. జీఏఐఎస్ 2024కి దారితీసే కీలక చొరవగా,
మ్యాథ్ హక్ 2.0 పాల్గొనేవారికి పరిశ్రమ నిపుణులతో సన్నిహితంగా మెలగడానికి, అత్యాధునిక సాంకేతికతలను అన్వేషించడానికి ఏ1 కమ్యూనిటీకి అర్థవంతంగా సహకరించడానికి అవకాశాన్ని అందిస్తుంది. ఈ హ్యాకథాన్ నుండి ఉద్భవించే వినూత్న పరిష్కారాలను చూసేందుకు
మ్యాథ్ లో మా డైనమిక్ ఎకోసిస్టమ్ ద్వారా ఏ1 స్టార్టప్‌ల వృద్ధికి మద్దతునిచ్చేందుకు మేము ఆసక్తిగా ఉన్నాం.ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్లోబల్ ఏ1 ఇన్నోవేషన్ సమ్మిట్ 2024 సెప్టెంబర్ 5,6, 2024లో హైదరాబాద్‌లో జరగనుంది. ఈవెంట్‌లో 50 మందికి పైగా వక్తల ఆకట్టుకునే లైనప్ ఉంటుంది. పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, ప్రభుత్వం ఫౌండేషన్‌లతో సహా వివిధ రంగాల నుండి 2,000 మంది ప్రతినిధులను ఆకర్షిస్తారు. మరింత సమాచారం కోసం దరఖాస్తు కోసం, వెబ్‌సైట్ లింక్ ని - https://www.mat-hub.ai/mathack సందర్శించండి.

## ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడయ్యే ఆయుర్వేదిక్ సబ్బు మెడిమిక్స్ ఘన వారసత్వాన్ని కళ్ళకుకట్టేలా

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆయుర్వేదం మరియు సంగీతాల యొక్క నయంచేసే గుణాలని ఒక దగ్గరకి చేరుస్తూ, భారతదేశపు ప్రముఖ ఆయుర్వేద వ్యక్తిగత సంరక్షణా బ్రాండ్ అయిన మెడిమిక్స్ తాలూకు 55 ఏళ్ళ ప్రయాణాన్ని కళ్ళకు కట్టేలా, మెడిమెక్స్ కుటుంబం వారు %-% సోప్‌ఎరా అనే ప్రత్యేకమైన కాఫీ టేబుల్ బుక్ ని ఆవిష్కరించేరు. నగరంలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో, ఈ పుస్తకం మొదటి ప్రతిని మాస్ట్రో ఇళయరాజా కి, డా.ఎ.వి.అనూప్, మేనేజింగ్ డైరెక్టర్, ఎవిఎ చోలాయిల్ హెల్త్ కేర్ ప్రై.లి, శ్రీ వి.ఎస్.ప్రదీప్, మేనేజింగ్ డైరెక్టర్ చోలాయిల్, అందజేశారు.
సోప్‌ఎరా అనేది, మెడిమిక్స్ తయారీదారులు ఎంపిక చేసిన విషయాలతో రూపొందించిన ఒక విశిష్టమైన కాఫీ టేబుల్ బుక్, పరివర్తకంగా సాగిన 55 ఏళ్ళ ఘన చరిత్రని ఈ పుస్తకం వివరిస్తుంది. ఆయుర్వేదం శక్తిని ఆవిష్కరించేందుకు అన్వేషించిన డా. వి.పి. సిద్ధన్ సాగించిన స్ఫూర్తిదాయిక ప్రయాణాన్ని ఈ పుస్తకం కళ్ళకు కడుతుంది.
ఈ సందర్భంగా, ఎవిఎ చోలాయిల్ హెల్త్ కేర్ ప్రై.లి. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ.వి.అనూప్ మాడ్లాడుతూ, "డా. వి.వి.సిద్ధన్, ప్రారంభించిన మెడిమిక్స్ ప్రయాణం తాలూకు ప్రయోజనం, ఆయన దార్శనికతలని అందంగా కళ్ళకు కట్టే ఈ సోప్‌ఎరా పుస్తకాన్ని ప్రవేశపెడుతున్నందుకు మాకు ఆనందంగా వుంది. మా వ్యవస్థాపకుని, వివిధ ఆసక్తులు, ఆయుర్వేదం భవిష్యత్ గురించి ఆయన వ్యాపారాత్మకమైన ముందుచూపులని ఈ పుస్తకం పట్టుకుంది. ఈరోజు ప్రతి ఇంటిలోనూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మా మెడిమిక్స్ బ్రాండ్ సాగించిన 55 ఏళ్ళ ప్రయాణంలో గుర్తుంచుకోదగిన సందర్భాలని దీని ద్వారా ముందుకు తీసుకువస్తున్నందుకు మేం గర్వపడుతున్నాం" అన్నారు.




శ్రీ అనూప్ కూడా ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఇంట్లో తయారు చేసిన ఒక చిన్న ఉత్పత్తి నుంచి విజయవంతంమైన ప్రపంచ బ్రాండ్ గా ఎదగడం వరకూ మెడిమిక్స్ ప్రయాణం, డా. వి.వి.సిద్ధన్, ఆయన భార్య శ్రీమతి సౌబాగ్యంల నాయకత్వం గురించి మనకి ఎంతో చెబుతుంది. పంపిణీదారులు, అమ్మకందార్లు, మా ఉద్యోగుల నిరంతర మద్దతు లేకుండా ఇది సాధ్యమయ్యుండేదికాదన్నారు. బలమైన మద్దతు నిచ్చే పర్యావరణవ్యవస్థ తాలూకు లోతైన విషయాలని, అందించిన తోత్పాటుని ఈ ఇది గ్రంథస్తం చేస్తుంది. ప్రతి ఒక్కరి మద్దతుకి మేం ఈ పుస్తకం ద్వారా కృతజ్ఞతలు తెలియజేసుకోవాలనుకుంటున్నాం. సోప్‌ఎరా నిజంగా ఓ స్ఫూర్తినిచ్చే పుస్తకం, కొత్త వ్యాపారసమారంభకులకు ఇది ఎన్నో పాఠాలు నేర్పిస్తుంది" అన్నారు.

# 'వరల్డ్ బ్రెస్ట్‌ఫీడింగ్ వీక్' నేపథ్యంలో వార్షిక క్విజ్...



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆగస్టు 1 నుండి 7వ తేదీల్లోని 'వరల్డ్ బ్రెస్ట్‌ఫీడింగ్ వీక్' నేపథ్యంలో ఫెర్నాండెజ్ హాస్పిటల్, నేషనల్ నియోనాటాలజీ ఫోరం తెలంగాణ స్టేట్ ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ట్విన్ సిటీస్ చాప్టర్ బ్రాంచ్ , పీడియాట్రిక్ అకాడమీ ఆఫ్ తెలంగాణ స్టేట్ , పారామిత చిల్డ్రన్స్ హాస్పిటల్, సుషేనా హెల్త్ ఫౌండేషన్‌తో పాటు పలు సంస్థల ఆధ్వర్యంలో వార్షిక బ్రెస్ట్‌ఫీడింగ్ క్విజ్‌ని నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ క్విజ్‌లో శిశువైద్యులు, నియోనాటాలజిస్టులు, నర్సులు, మంత్రసానులు, కౌన్సెలర్ తదితర 60 మంది ఆరోగ్య సంరక్షణ నిపుణులు పాల్గొన్నారు.ఈ క్విజ్‌లో భాగంగా తల్లిపాలకు సంబంధించిన వైజ్ఞానిక అంశాల్లో అవగాహన కల్పించడం, తల్లీ-బిడ్డల ఆరోగ్య ప్రయోజనాలు, పోషకాహార సమాచారం, తల్లిపాలు ఇచ్చే పద్ధతులు, సాధారణంగా ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడం వంటి అనేక అంశాలపై దృష్టి సారించింది. విజ్ఞాన సమాచారంతో ఆకర్షణీయంగా రూపొందించిన ఈ క్విజ్‌లో పాల్గొనేవారికి.. తల్లిపాలు పట్టడం పట్ల వారి అవగాహనను, ప్రాధాన్యతను పెంచుకోవడానికి ప్రోత్సహించింది. ఆరోగ్యకరమైన ఈ పోటీ స్ఫూర్తిని పెంపొం దించడంతోపాటు తల్లిపాలు పట్టడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసింది. అనంతరం క్విజ్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన వారు అవార్డులతో గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా ఫెర్నాండెజ్ హాస్పిటల్ నియోనాటాలజీ హెడ్ డిపార్ట్మెంట్, డాక్టర్ తేజోప్రతాప్ ఓలేటి మాట్లాడుతూ.. తల్లి పాలివ్వడంలో అత్యాధునిక పరిజ్ఞానం, అత్యుత్తమ విధానాలతో...ఆరోగ్య సంరక్షణ నిపుణులకు అవగాహన కల్పించడంతోపాటు సాధికారత కల్పించాలనే తమ నిబద్ధతకు ఈ వార్షిక బ్రెస్ట్‌ఫీడింగ్ క్విజ్ నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. తల్లులకు మెరుగైన సంరక్షణనిస్తూ, వారి పిల్లల శ్రేయస్సును నిర్ధారించగలమని అన్నారు. ఈ తరహా సహకార ప్రయత్నాలను ఐవైసీఎఫ్ సీనియర్ సలహాదారు డాక్టర్.ఇంద్రశేఖర్ రావు ప్రశంసించారు.ఈ వేడుకను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం, సమిష్టి అంకితభావం కీలకమని అభినందించారు.ఎన్ఎన్ఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ యాదయ్య.. తల్లిపాల యొక్క ప్రాధాన్యతను,

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు ఏబివిపి నాయకుల వినతి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07):విద్యారంగ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతూ అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థి సంఘం నాయకులు బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశంకకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనేందుకకు ఆమనగల్లుకు విచ్చేసిన కలెక్టర్‌ను ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు కలిసి ఆమనగల్లు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విన్నపించారు.కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినవారిలో ఏబివిపి నగర కార్యదర్శి పురుగుల శివ, నాయకులు లండం మల్లేష్, కొట్ర సురేష్, గోపి గిరి, నరేష్, చెన్నంశెట్టి మల్లేష్, తదితరులున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత - కేసు నమోదు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): ఆమనగల్లు మండలం మేడిగడ్డతాండ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టివేసి కేసు నమోదుచేసినట్లు ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో మండల పరిధిలోని శంకర్‌కొండ తాండకు చెందిన నేనావత్ రమేష్ అనే వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ టిఎస్07యుఎల్0906 నంబర్ గల తన ట్రాక్టర్‌లో ఇసుకను ఆమనగల్లు పట్టణంలో అమ్మకానికి తెస్తుండగా పెట్రోలింగ్ పోలీసులు గమనించి ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను తరలించేవారిపై కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## జనగాం న్యాయవాదుల నిరసనకు ఆమనగల్ బార్ సభ్యుల మద్దతు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): జనగాం జిల్లాకు చెందిన న్యాయవాద దంపతులైన అమృతరావు, కవితలపై దాడి చేసిన సీ.ఐ రఘుపతి, ఎస్.ఐ తిరుపతి లతో పాటు పోలీస్ సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న జనగాం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌కు బుధవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాది అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు మద్దతు పలిపారు. ఈ సందర్భంగా జనగాం జిల్లా న్యాయస్థానం బార్ అసోసియేషన్‌ను సందర్శించి గాయపడ్డ న్యాయవాద దంపతులను పరామర్శించినట్లు యాదిలాల్ తెలిపారు. అదేవిధంగా .నిరసన ర్యాలీ కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ బృందం పాల్గొని అమృతరావు, కవిత దంపతులపై దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా న్యాయవాద దంపతులకు న్యాయం జరిగే వరకు బార్ అసోసియేషన్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా యాదిలాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ బార్ న్యాయవాదులు గణేష్ గౌడ్, సంతోష్, దేవేందర్, బిక్య నాయక్ తదితరులు ఉన్నట్లు యాదిలాల్ వివరించారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని చేనేత కార్మికుల సమస్యలను వివరిస్తున్న టీపీసీసీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా వీవర్ సెల్ అధ్యక్షుడు రవికుమార్‌లు తదితరులు

# చేనేత కార్మికుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి

▶▶ జీవనశైలిలో మార్పువల్లే చేనేతలకు ఆధరణ తగ్గింది ▶▶ భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడే చేనేత వస్త్రాలను అధికారులు ధరించాలి ▶▶ చేనేతరంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశంక ▶▶ పిల్లలు చదువుకుంటేనే కుటుంబాలు బాగుపడతాయి, చదువుతోనే సమాజంలో గౌరవం ▶▶ పట్టణాభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి ▶▶ రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకుందాం : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 07): చేనేత కార్మికుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అహర్నిషలు కృషిచేస్తున్నాయని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశంక అన్నారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ తరపున అందుతున్న ప్రతి పథకాన్ని వారికి అందే విధంగా చూస్తానని ఆయన పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆమనగల్లు మండల పరిషత్ సమావేశ మందిరంలో చేనేత కార్మికుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ శశంక, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, చేనేత, జౌళిశాఖ అడిషనల్ డైరెక్టర్ ఇందిరలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వళనగావించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ శశంకను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేనేత సహకార సంఘం నాయకులతో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా గత యేడాది జిల్లా స్థాయి పురస్కారం అందుకున్న చేనేత కార్మికులు సత్యనారాయణ, పురుషోత్తంలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, చేనేత సహకార సంఘం నాయకులు శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ శశంక మాట్లాడుతూ 1905 ఆగస్టు 7న కోల్‌కత్తాలోని టౌన్‌హాలులో జరిగిన సమావేశంలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందని, 2015లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగస్ట్ 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రకటించారని కలెక్టర్ తెలిపారు. దేశంలోని చేనేత కార్మికులందరిని గౌరవించడం చేనేతరంగాన్ని ఉత్తేజపర్చడం ప్రధాని ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. భారతీయ సంస్కృతికి చేనేతకు చాలా దగ్గరి సంబంధం ఉందన్నారు. కాలానుగుణంగా వచ్చిన మార్పుల కారణంగా జీవనశైలిలో మార్పులు మొదలయ్యాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తరపున చేనేత కార్మికులకు అన్ని రంగాల్లో ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సంస్కృతి సంప్రదాయాలు కాపాడడం కోసం అధికారులందరూ ప్రతి సోమవారం చేనేత వస్త్రాల ధరించి విధుల్లో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ పక్క గృహాలు మంజూరు చేసేలా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా 50 సంవత్సరాల లోపు చేత కార్మికులకు పెన్షన్ మంజూరు కోసం ప్రిన్సిపాల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కల్వకుర్తిలో ఉన్న చేనేత కార్మికులందరినీ ఆదుకోవడం కోసమే జిల్లాలోని ఆమనగల్లు మండలంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. చేనేత కార్మికులు తమ రక్తాన్ని ధారబోసి వివిధ రకాల వస్త్రాలను తయారు చేయడం జరుగుతుందని, చేనేత రంగాన్ని కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చేనేత కార్మికులను అన్ని రంగాల్లో ప్రోత్సహించి ప్రభుత్వపరంగా వారికి అందించే సబ్సిడీ రుణాలు, పక్కా గృహాలు, పెన్షన్లు తదితరాలన్నీ అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అందులో అర్హులైన చేనేత కార్మికులకు అవకాశం కల్పిస్తామన్నారు. అర్హులైన ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ పక్క గృహాలు అందించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో ఉన్న చేనేత సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. చేనేత సహకార సంఘంకు సంబంధించిన ఖాళీ స్థలంలో పద్మశాలి భవనం నిర్మించేందుకు నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. అదేవిధంగా గుర్రంగుట్ట పైన





ఉన్న భక్త మార్కండేయ దేవాలయానికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. పద్మశాలీలు, చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి ఉద్ఘాటించారు. పిల్లలు చదువుకుంటేనే కుటుంబాలు బాగుపడతాయని, పట్టణంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులు అతితొందరలోనే ప్రారంభించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. పట్టణాభివృద్ధిలో ప్రతి ఒక్కరుభాగస్వాములై పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే కసిరెడ్డి కోరారు. ఈ సమావేశంలో చేనేత సహకార సంఘం అడిషనల్ డైరెక్టర్ ఇందిరా, డిఆర్‌డిఓ శ్రీలత, డిపిఓ సురేష్‌మోహన్, డిఈవో సుశీందర్‌రావు, ఐసిడిఎస్ పిడి పద్మజారమణ, స్పెషల్ ఆఫీసర్ సుజాత, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధురి, తహసీల్దార్ సి.హెచ్ లలిత, మున్సిపల్ కమీషనర్ వసంత, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ వైస్ ఎంపిపి నట్ట నారాయణ, డిసిసి అధికారప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణయ్య, ఉపాధ్యక్షులు అప్పం శ్రీను, గుర్రం కేశవులు, అవ్వారి శివలింగం, శ్రీను, ఎంగలి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు జగన్, మెకానిక్‌బాబా, విజయ్‌రాథోడ్, విజయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా పెట్టుబడి వేడుక



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 07):నారాయణ స్కూల్ లో క్యాబినెట్ పెట్టుబడి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.విద్యార్థులు క్రమశిక్షణతో పాటు నాయకత్వం,ఐక్యత కలిగి నైతికతలో నిష్పక్షపాతంగా నిజాయితీగా ఉండాలని సూచించారు.చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని,తమ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అన్యాయాలు,ఆకృత్యాలు జరిగిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని తెలిపారు. అనంతరం నారాయణ స్కూల్ జిఎం గోపాల్ రెడ్డి,ఏజీఎం రవీంద్రబాబు గెలుపొందిన విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేశారు.విద్యార్థులకు తమ బాధ్యతల గురించి తెలియజేసి,వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రవికుమార్,వైస్ ప్రిన్సిపల్ స్నేహ,హరిత, రాజ్ మోహన్,ఆర్అండ్ డి శివరంజని,మహేశ్వరి, మీనా,కోఆర్డినేటర్స్ మనోహర్, వాణి,స్వప్న,డీన్ సుభాష్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో బిల్ కలెక్టర్ మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ ఆగస్ట్ (07):జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బిల్ కలెక్టర్ యంజల జంగయ్య బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు.బిల్ కలెక్టర్ జంగయ్య మృతి పట్ల మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, పలువురు నాయకులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు.

## గృహిణి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 07):గృహిణి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన భగవందాస్ అహిర్వాల్ 2నెలల క్రితం అతని భార్య అనిత అహిర్వాల్(29)తో కలిసి పని నిమిత్తం హైదరాబాద్ వచ్చి హార్డ్వేర్ పార్క్ ఫేజ్ 2 వద్ద అపోలో మైక్రో సిస్టం కంపెనీలో ఉంటున్నారు. అక్కడ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.ఈనెల 6న భగవందాస్ సుమారు 5:30 గంటలకు మార్కెట్ కు వెళ్లి అరగంట తర్వాత వచ్చి చూడగా అతని భార్య అక్కడ కనిపించలేదు.దీంతో అతని భార్య గురించి చుట్టుపక్కల ప్రాంతాల వద్ద సోదాలు చేసిన ఆచూకీ లభ్యం కాలేదు.కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని భగవందాస్ పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జీవకోటి మనుగడకు మూలాధారం వృక్షసంపద

★ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలి
★ఆకుతోటపల్లి ప్రభుత్వభూమిలో వివిధ రకాల మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ శశాంక



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 07): జీవకోటి మనుగడకు వృక్షసంపదనే మూలాధారమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశంక అన్నారు. ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన కోరారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లిలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎంపిడిఓ కుసుమమాధూరి ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శశంక ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో 10 శాతం వెంచర్ నిర్వాహకులు కేటాయించిన ప్రభుత్వభూమిలో బుధవారం జిల్లా, డివిజనల్, మండలస్థాయి అధికారులతో కలిసి ఆయన వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులంతా కృషి చేయాలని కోరారు. అనంతరం ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి కూలీ డబ్బులు సక్రమంగా అందుతున్నాయా, సమస్యలు ఏవైనా వున్నాయా అని వివరాలు తెలుసుకున్నారు. మీ కుటుంబాల్లో ఒక్కరికైనా స్మార్ట్ ఫోన్ ఉంటుంది కదా మీ పిల్లల వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్ ద్వారా ఉపాధిహామికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని కలెక్టర్ కూలీలతో పేర్కొన్నారు.కూలీలకు విధిగా పేస్లిప్, మస్టర్‌లు తప్పకుండా ఇవ్వాలని ఈజీఎస్ ఉద్యోగులను ఆయన ఆదేశించారు. అనంతరం ఆమనగల్లు ఎంపీడీవో కుసుమ మాధురి ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా చెట్లునాటే కార్యక్రమాన్ని చూసి కలెక్టర్ అభినందించారు. అనంతరం మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమీకోన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్‌వాడి కేంద్రంలోకి వెళ్లిన కలెక్టర్ పిల్లల సంఖ్య చాలా తక్కువ ఉండటాన్ని గమనించి అక్కడే ఉన్న ఐసిడిఎస్ పిడి పద్మజారమణ, సిడిపిఓ శాంతి రేఖలను పిల్లల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని సూచించారు. ఈ అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేసే అంగన్వాడీ టీచర్ రాజీనామా చేయడంతో టీచర్ పోస్టు ఖాళీగా ఉందని ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కేంద్రాలలో ఎన్ని ఖాళీలు ఉన్నాయని నివేదిక ఇవ్వాలని సిడిఎస్ పి.డి పద్మజరమణకు కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వంటగదిని పరిశీలించారు. అనంతరం పాఠథమీకోన్నత



పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ముందుగా విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని అక్కడే ఉన్న డీఈఓ సుసింధర్ రావు, ఎంఈఓ సర్దార్‌నాయక్‌లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కొందరు గ్రామస్తులు పెన్షన్ సమస్యలు, గ్రామానికి బస్సు సౌకర్యం గురించి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు కలెక్టర్ దృష్టికి తేగా ముందుగా విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా గ్రామస్తులు కృషి చేయాలని వారికి సూచించారు. పాఠశాలల వేళల్లో బస్సులు నడిపేందుకు సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, గ్రామస్థులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండ ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణించేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ శశంక కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అడిషనల్ డైరెక్టర్ ఇందిరా, డిఆర్‌డిఓ శ్రీలత, డిపిఓ సురేష్‌మోహన్, డిఈవో సుశీందర్‌రావు, ఐసిడిఎస్ పిడి పద్మజారమణ, స్పెషల్ ఆఫీసర్ సుజాత, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధురి, తహసీల్దార్ సి.హెచ్ లలిత, ఎంఇఓ సర్ధార్‌నాయక్, ఎస్.ఐ వెంకటేష్, ఏపిఓ మాధవరెడ్డి, ఏపిఎమ్ వెంకట్‌రెడ్డి, ఉపాధిహామి కూలీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.